


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 01-11-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 45 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# అశేష భారతావనికే సర్దార్



సర్దార్ విగ్రహావిష్కరణ చేసిన ప్రధాని మోదీ

182 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే అతి ఎత్తైన విగ్రహంగా రికార్డు

143వ జయంతి సందర్భంగా ఉక్కుమనిషికి భరతజాతి నివాళి

కేవడియా: సమైక్యతా సారథిగా, అశేష భారతావనికి సర్దార్‌గా నిలిచిన ఉక్కు మనిషికి భరత జాతి సమున్నతంగా నివాళులర్పించింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 143వ జయంతి సందర్భంగా పటేల్ భారీ విగ్రహాన్ని ప్రధాని మోదీ గుజరాత్‌లోని కేవడియాలో జాతికి అంకితం చేశారు. 182 మీటర్ల ఎత్తుగల ఈ విగ్రహం ప్రపంచంలో అతి ఎత్తైన విగ్రహంగా రికార్డుల కెక్కింది. ఈ కార్యక్రమంలో భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, ఉపముఖ్యమంత్రి నితిన్ పటేల్, మధ్యప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

**విగ్రహం విశేషాలు**

విగ్రహం ఎత్తు: 182 మీటర్లు (సుమారు 597 అడుగులు)

**నిర్మాణ ప్రదేశం:**

సాధు బెట్ ఐలాండ్. సర్దార్ సరోవర్ డ్యామ్‌కు 3.5 కిలోమీటర్ల దూరం. వింధ్యాచల్, సాత్పూర పర్వత సానువుల మధ్య. తరువాయి 2లో..



## విభజన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే

రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలులోని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన హామీలన్నింటినీ కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీని అంటరాని పార్టీగా తరువాయి 2లో..



## నాపై హత్యకు కుట్ర..

### హైకోర్టులో జగన్ పిటిషన్!

హైదరాబాద్: విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడి ఘటనపై ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల దాడి జరిగిందని పిటిషన్‌లో జగన్ పేర్కొన్నారు. తన హత్యకు కుట్ర జరిగిందని, కేంద్ర దర్యాప్తు సంస్థతో ఈ ఘటనపై విచారణ చేయించాలని కోర్టును జగన్ కోరారు. ఈ పిటిషన్ రేపు విచారణకు రానుంది. ఈ కేసులో ప్రతివాదిగా చంద్రబాబు పేరును జగన్




## నాణ్యమైన ఉత్పత్తులకు కేరాఫ్ వాల్మార్ట్ ఇండియా

### గాజువాకలో ప్రారంభించిన మంత్రి లోకేష్




గాజువాక: విశాఖ గాజువాక ఆటోనగర్‌లో వాల్మాట్ ఇండియాను రాష్ట్ర ఐ.టి శాఖ, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. సుమారు 4ఎకరాల స్థలంలో భారీ ఎత్తున ఈ వాల్మార్ట్ ఇండియా సంస్థ ఏర్పాటు చేసింది. బుధవారం సంస్థ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి లోకేష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌సిటీ విశాఖపట్నం గాజువాకలో ఈ వాల్మార్ట్ ఇండియాను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ వాల్మార్ట్ ఇండియా ద్వారా తరువాయి 2లో..

## అవినీతి వలలో ఎపి.ఐ.ఐ.సి సర్వేయర్ ...

- రెవెన్యూ విభాగంలో అటెండర్ స్థాయి నుండి సర్వేయర్ స్థాయికి ఎదిగిన ఆర్ .చిరంజివి రావు ...
- కోట్ల రూపాయల ఆస్తిని గుర్తించిన అధికారులు ....
- ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాల సీజ్ ....
- బ్యాంక్ అకౌంట్‌పై దృష్టి ....
- తనిఖీలలో పాల్గొన్న మూడు జిల్లాల ఎసిబి అధికారులు



విశాఖపట్నం: ఎసిబి చెరలో మరో అవినీతి చేప చిక్కింది . రెవిన్యూ విభాగంలో ఎపి .ఐ .ఐ .సి సర్వేయర్‌గా విదులు నివహిస్తున్న ఆర్ .చిరంజీవి రావు ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టారన్న సమాచారం మేరకు జిల్లాలో తరువాయి 2లో..

## రఫేల్ వివరాలు కోర్టుకు ఇవ్వలేం: కేంద్రం

దిల్లీ: రఫేల్ ఒప్పందంపై రాజకీయ దుమారం రేగిన వేళ ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. రఫేల్ ఒప్పందానికి అయిన ఖర్చు, యుద్ధ విమానాల ధర తదితర పూర్తి వివరాలను 10రోజుల్లోగా సీల్డ్ కవర్‌లో సమర్పించాలని న్యాయస్థానం అడిగింది. అయితే ఈ వివరాలను బహిర్గతం చేయలేమని కేంద్రం వెల్లడించింది.

ఒప్పందం విలువ, యుద్ధ విమానాల ధరకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు సమర్పించాలి. రానున్న 10 రోజుల్లో ఇది జరగాలి అని జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్రానికి సూచించింది. అయితే కేవలం ధరకు సంబంధించిన వివరాలు మాత్రమే తాము అడుగుతున్నామని, సాంకేతికపరమైన వివరాలు వెల్లడించాల్సిన తరువాయి 2లో..






# ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు : కమిటీ చైర్మన్



విజయనగరం : జిల్లా ఆసుపత్రిలో 300 మేక్స్ ఎక్స్రే మిషన్ ఏర్పాటు చేయడానికి ఒక లక్ష 15 వేల, 940 రూపాయలలతో ఎక్స్రే గదిని ఆధునీకరించేందుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఆమోదం తెలిపింది. బుధవారం జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్ అధ్యక్షత కలక్టర్ చాంబర్‌లో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. డా.ఎన్టీఆర్ కేన్సర్ కేర్ ట్రస్ట్‌కు రెండు ఎకరాల స్థలం కేటాయించేందుకు స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాసుపత్రి, ఘోసాసుపత్రిలో అత్యవసర ఆక్సిజన్ కొనుగోలుకు 85వేల494 రూపాయలు చెల్లించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. ఘోసాలో ల్యాబ్ టెస్ట్ నివేదికలు మోడాల్ సంస్థ ఇవ్వని కారణంగా అవసరమైన పరికరాలు కొను గోలు చేసి పరీక్షలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా తదుపరి సమావే:ంలో మోడాల్ సంస్థ ప్రతినిధులతో చరించాలని నిర్ణయించారు. అలాగే రోగుల సహాయకుల కోసం మరుగుదొడ్లు, స్నానపుగదులు నిర్మాణానికి సులబ్ కాంప్లెక్స వారితో, అసంతృప్తిగా ఉన్న 108 వాహన సేవలు మెరుగుపర్చేందుకు సంబంధిత ప్రతినిధులతో ప్రత్యేక సమావే:ం ఏర్పాటుచేయాలని తీర్మానించారు. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 29వ తేదీ వరకు జరిగిన జమా ఖర్చులు కమిటీ ఆమోదించింది. గత సమావేశంలో చర్చించిన ఘోషాలో ఆర్.ఓ ప్లాంట్ రక్షణ షెడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, డ్యామేజ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులు పూర్తి అయ్యాయని కమిటీ కన్వీనర్ నివేదిక ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌కు కమిటీ సన్మానం: పోషణ్ అభియాన్ అమలులో జాతీయ సాధించిన జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్మన్‌కు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపి, ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఘనంగా సత్కరించారు.

ఈ సమావేశంలో కమిటీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, కన్వీనర్ డాక్టర్ సీతారామరాజు, సభ్యులు జి.పత్యానందరావు, డాక్టర్. డి.వి.జి.శంకర రావు, డాక్టర్. కె.విజయలక్ష్మి, డాక్టర్ జి.ఉషశ్రీ, పి.అమ్మాజీ, టి.వేణుగోపాల్, టి.వి.ఎస్.ఎన్.రెడ్డి పాల్గొన్నారు.

## ఏయూ సహకార సంఘం కార్యదర్శిగా లక్ష్మణబాబు

**ఉపాధ్యక్షునిగా ఎం.తాతారావు, సంయుక్త కార్యదర్శిగా డి.శ్రీనివాస్**

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగుల సహకార సంఘం నూతన కార్యదర్శిగా చిన్నిపిల్లి లక్ష్మణ బాబు నియమితులయ్యారు. బుధవారం ఉదయం ఆయన సహకార సంఘం కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. సంఘం ఉపాధ్యక్షునిగా ఎం.తాతారావు, సంయుక్త కార్యదర్శిగా డొక్కర శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీరిని సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, కోశాధికారి డాక్టర్ పి.ప్రేమానందం, డైరెక్టర్లు డాక్టర్ పి.ప్రేమానందం, డి.గోవింద, డి.వి రమణా రెడ్డి తదితరులు అభినందించారు. కార్యక్రమంలో వర్సిటీ ఉద్యోగులు శివారెడ్డి, విశ్రాంత ఉద్యోగులు వాకా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

- చంద్రశేఖర కల్కుర



విజయనగరం: గ్రంథాయాలు సరస్వతీదేవి కొలువై యుండే దేవాలయాలు అని ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ గాంధేయ వాది, 2018 సం॥ వావిలాల గోపాలకృష్ణయ్య పురస్కార గ్రహీత చంద్రశేఖర కల్కుర అన్నారు. బుధవారం ఉదయం విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా సంఘం పట్టణశాఖ అధ్యక్షులు గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని బుచ్చెన్న కోనేరు సమీపంలో గల శారదా విద్యాపీఠ్‌లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత గ్రంథాలయంలో పుస్తకాలను చదవడం దినచర్యలో పెట్టుకోవాలని, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచెర్ల హరి సర్వోత్తమరావు వంటి మహనీయుల అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రంథాలయాలు ఏవిధంగా దోహదపడతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు, రొంగలి పోతన్న, జమ్ము బంగారం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె వి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 2వతేదీన శివాలయం ప్రారంభం

పరవాడ తాజా మాజీ సర్పంచ్ చుక్కా



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో శుక్రవారము శివాలయంమును ప్రారంబిస్తామని పరవాడ తాజామాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు తెలిపారు. బుధవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ శుక్ర వారము శివా లయమును ప్రారంభిస్తామని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా స్దానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ముఖ్య అతిథులుగా వైసిపి పెందుర్తినియోజక వర్గఇనచార్జి అన్నం రెడ్డి అదీప్ రాజ్, లారస్ సిఇఒ చావా సత్యనారాయణ మరియు గౌరవ అతిథులుగా జిల్లాప్రాదేశికసభ్యులు పైల జగన్నాదరావు, పరవాడఎంపిపి మాసవరపు అప్పలనాయుడు,రియల్ ఎస్టేట్ సభ్యులు రెడ్డినాయుడు పోల్గొంటారని తెలిపారు. విగ్రహప్రతిష్టకులుగా పరవాడ తాజామాజీ సర్పంచ్ చుక్కరామునాయుడు,ఎంపిటీసి సభ్యులు పైల శ్రీనువాసురావు, సిరపురపు అప్పల నాయుడు పోల్గొంటారని తెలిపారు. అదే విధంగా శుక్రవారము మద్యహ్నం అలయంవద్ద భారి అన్నసమారాధను ఎర్పాటు చేస్తామని ఈ అన్న సమారాధనకు పరవాడలో వున్న భక్తులు అందరూ విదిగా హజరుకాగలరుని అయన కోరారు.

రెండుకోట్ల యాభై లక్షలతో

## ముప్పై పడకల హాస్పిటల్ ప్రారంభం



చోడవరం : చోడవరం మండలంలో బుధవారం ఉపముఖ్యమంత్రి చింతకాయల చినరాజప్ప చేతులు మీదుగా స్థానిక గవర్న మెంట్ హాస్పిటల్లో సుమారు రెండుకోట్ల యాభై లక్షలుతో ముప్పై పడకల హాస్పిటల్ ప్రారంభించారు. చోడవరంలో దుడ్డివీధిలో ఎస్ డి ప్ ఎస్ డి పి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో శ్రీ నూకాంబిక కల్యాణ వేదిక యాభై లక్షల విలువతో ఉప ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఓపెన్చేసారు. దీన్ని ముఖ్యమంత్రితో మాట్లాడి యాభై పడకల హాస్పిటల్గా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఇంటింటికి కొళాయి పథకాన్ని రాష్ట్రంలో మొదటిసారిగా చోడవరంలో నా చేతులు మీదుగా ఇప్పించడం అందంగా ఉంద న్నారు రాష్ట్రంలో వెనకబడిన నియోజక వర్గాలను ఏడింటిని గుర్తించాము దీనికి మూడువందల ఐదుకోట్ల వెచ్చించాము. అందులో చోడవరం ఒకటి అన్నారు రైతులకు యాడాదికి అరవై ట్రాక్టర్లు ఇస్తున్నా మన్నారు ఎస్సి వర్గాలకు విదేశ చదువులకు పదిలక్షలు కాపులను బిసిలో చేర్చి లోన్లకు మూడువేలకోట్లు ఎటున్నామన్నారు పక్కాఇళ్లు ఇరవై ఐదులక్షలు ఇచ్చాము ఇంకా ఆరు లక్షలు ఇస్తామన్నారు ఆర్ .బి రోడ్లు అభివృద్ధి చేస్తున్నాం పదహారువేలు కోట్లు లోనులో ఉన్నప్పటికీ అరవై ఇదికోట్లు పనులు చేపట్టాము ప్రతి నియోజక వర్గానికి వెయ్యికోట్లు ఖర్చు చేశామంటూ ప్రతిపదకం పేదవాడికి అందేలా చూస్తున్నా మంటూ రైతులకు పురుషోత్తపురం పథకం ద్వారా నీరు ఇస్తున్నామంటూ పెళ్ళికానుక క్రింద మహిళలకకు ఇరవై ఐదువేలు, అన్నక్యాంటీన్లకుడా చోడ వరంలో ప్రారంభించారు. ఈ సభకు ఎమ్మెల్యే రాజు, లాలం భవాణి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## "బేటీ పడవో-బేటీ బచావో" పోటీలు

విజయనగరం: ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కళా ఉత్సవ్ నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. "బేటీ పడవో-బేటీ బచావో" పేరుతో జరిగే ఈ ఉత్సవాల్లో గానం....సంగీత వాయిద్య పరికరాలు, నృత్యం, చిత్ర లేఖనం పోటీలు ఉంటాయని తెలిపారు. బొబ్బిలి డివిజన్‌లో నవంబర్ 3వ తేదీన ఉదయం గంటలకు సంస్థానం హైస్కూలోను డివిజన్ స్థాయి పోటీలను నిర్వహిస్తారు. బొబ్బిలి, విజయనగరం డివిజన్‌లోని పాఠశాలలకు అదే రోజు ఉదయం ప్రభుత్వ మహా రాజా సంస్కృతిక ఉన్నత పాఠశాలలో జరుగుతాయి. జిల్లా స్థాయి ఉత్సవాలు నవంబర్ 6వ తదేఈ ఉదయం ఉదయం 9 గంటలకు సైయింట్ ఎంథోనీస్ బాలికల పాఠశాలలో పోటీలు నిర్వమిస్తారు. విద్యార్థులను ఆయా పోటీలకు పంపించవలసిందిగా ప్రధానోపాధ్యాలను ఆ ప్రకటనలో కోరారు.

## వృద్ధునికి అల్పాహారం సమకూర్చిన వృద్ధమిత్ర

విజయనగరం : స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పనిచేయుచున్న హెడ్ కానిస్టేబులు పట్టణంలోని ఆర్టీసి కాంప్లెక్స్ పరిసరాలలో సంచరిస్తున్న వికలాంగ వృద్ధునికి అల్పాహారం, కొంత నగదును బుధవారం సమకూర్చారు. విజయ నగ రం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబులుగా పనిచేస్తూ,ఆర్టీసి కాంప్లెక్సు వద్ద విధులు నిర్వ హిస్తున్న ఎస్. నాగఆదిత్యకు ఆకలితో కాంప్లెక్స్ పరిసరాల్లో తిరుగుతున్న ఒక అనాథ వృద్ధుడ్ని గుర్తించారు. వెంటనే, అతనివివరాలు తెలుసుకొని, యోగ క్షేమాలు గురించి విచారించారు. అనాథ వృద్ధుని అవసరాలను గుర్తించి, అతనికి అల్పాహారం, కొంత నగదును అందించారు. జిల్లా ఎస్పీ శ్రీ జి. పాలరాజు వృద్ధుల రక్షణకు చేపడుతున్న చర్యల పట్ల ఆకర్షితులై, తాము కూడా వృద్ధులకు ఏదో రకంగా సేవలందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా ట్రాఫిక్‌హెచ్‌సి ఎస్.ఎన్.ఆదిత్య తెలిపారు.

# మోడీ పాలనలో... ప్రయివేటు,విదేశీ కంపెనీలకే లాభాలు

**- ప్రభుత్వ రంగ సంస్థలు హెచ్‌సిఎల్, షిప్‌యార్డుల్లో ఉద్యోగాల భర్తీ లేదు**
**- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం**
**- సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్**




విశాఖపట్నం : మోడీ పాలనలో ప్రయివేటు, విదేశీ కంపెనీలు లాభాలు పొందే విధానాలు అమలవుతున్నాయని సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. సిఐటియు అఖిల భారత వర్కింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన ఆయన జాతీయ అధ్యక్షులు కె హేమలతతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ కంపెనీలకు రాయితీలు, దేశ జాతీయ సంపదను కారు చౌకగా దోచి పెడుతున్నారన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలకు సరైన ప్రోత్సాహకాలు, రాయితీలు ఇవ్వకుండా నష్టపోయేలా చేస్తున్నారన్నారు. ఈ విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగ సంస్థలు దివాళా తీయడంతో పాటు మూత పడుతున్నాయన్నారు. దీంతో దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్మికుల సంఖ్య తగ్గిపోవడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు నానాటికీ తగ్గిపోతున్నాయన్నారు. దేశ సంపద విదేశీ, ప్రయివేటు కంపెనీల యజమానుల జేబుల్లోకి పోవడంతో భారతదేశం ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. దేశంలో విపరీతంగా పన్నులు పెరిగిపోయాయని, కార్మికులు, రైతులు వారికి వచ్చే ఆదాయాలు సరిపోక దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. వ్యవసాయ పెట్టుబడులు పెరిగిపోవడంతో రైతులు సంక్షోభంలో ఉన్నారన్నారు. పెట్టుబడి పోయి రైతు కుటుంబం గౌరవంగా బతికేలా మద్దతు ధరలను నిర్ణయించేలా సిఐటియు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందన్నారు. నవంబరులో మరోసారి కిసాన్ ర్యాలీ చేపడతామన్నారు.

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై జాతీయ స్థాయిలో సిఐటియుతో సహా ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, ఎఐసిసిక్యు వంటి అన్ని కార్మిక సంఘాలతో కలిసి సంయుక్త పోరాటాలు నిర్వహిస్తామన్నారు. 70 లక్షల మంది ఉద్యోగులను తొలగించారు డా॥ కె హేమలత, సిఐటియు జాతీయ అధ్యక్షులు: నవంబరు 1 నుండి 3 వరకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సిఐటియు ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నామని జాతీయ అధ్యక్షులు కె హేమలత అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకపోవడం, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రయివేటుకు కట్టబెట్టడం వంటి కార్మిక వ్యతిరేక విధానాలను మోడీ అమలు చేస్తున్నారన్నారు. బిజెపి పాలనలో కార్మికుల సామాజిక సంక్షేమ సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. వీటన్నింటినీ అడ్డుకునేందుకు అవసరమైన పోరాట సన్నాహాలను ఈ వర్కింగ్ కమిటీ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామన్న మోడీ 70 లక్షల ఉద్యోగులను తీసేశారన్నారు. పెట్టుబడుల కోసమే కార్మిక చట్టాలు మారుస్తున్నామని చెబుతున్నారని, అయినా పెట్టుబడులు రావడం లేదన్నారు. ధరలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ పాలనలో రోజూ పెట్రోలు, డీజిల్ ధరలు పెగరుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కులం, మతం, ప్రాంతీయ తత్వాలు ముందుకు రాకుండా ఉద్యోగ, కార్మిక సమస్యలు ఎజెండాగా మార్చేలా ఉద్యమ కార్యాచరణ తయారు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు, ఎం జగ్గునాయుడు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అశేష భారతావనికే సర్దార్



వ్యయం: రూ.2,989 కోట్లు. ప్రాజెక్టు మొత్తం పరిధి 19,700 చదరపు మీటర్లు.

నిర్మాణంలో 1700 టన్నుల కాంస్యం, 1,80,000 క్యూబిక్ మీటర్ల సిమెంటు, 18,500 టన్నుల స్టీల్ కాంక్రీట్‌లో కలిపి, 6500 టన్నుల స్టీల్ విడిగా స్ట్రక్చర్ కోసం వాడారు. ఒక మనిషి 5.6 అడుగులు ఉన్నాడనుకుంటే అలాంటి 100 మంది వ్యక్తులను నిలువుగా ఒకరిపై ఒకరిని నిలిపితే ఎంత ఎత్తు ఉంటారో అంత ఎత్తున విగ్రహం ఉంటుంది.

విగ్రహం ఛాతీ వరకూ రెండు లిఫ్ట్‌ల్లో సందర్శకులు వెళ్లవచ్చు. ఆ ప్రాంతంలో ఒకేసారి 200 మంది నిలుచుని పరిసరాలను వీక్షించవచ్చు.

విగ్రహం గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వచ్చే గాలులను తట్టుకోగలదు. 6.5 తీవ్రతతో వచ్చే భూకంపాలనూ తట్టుకుని నిలవగలదు.

విగ్రహాన్ని చేరుకోవడానికి రెండు మార్గాలు ఉంటాయి. 320 మీటర్ల పొడవైన వంతెన లేదంటే పడవల్లోనూ చేరుకోవచ్చు.

3 వేల మంది కార్మికులు, 300 మంది ఇంజినీర్లు ఈ నిర్మాణం కోసం పని చేశారు.

ఒక్కో లిఫ్ట్‌లో ఒకేసారి 26 మంది వెళ్లవచ్చు. కేవలం అరనిమిషంలో లిఫ్ట్ 500 అడుగులు వెళ్తుంది.

మొత్తం 3వేల పటేల్ ఫొటోలను పరిశీలించి విగ్రహానికి రూపునిచ్చారు. 1949లో తీసిన ఫొటో ప్రధాన పాత్ర వహించింది.

## విభజన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రానిదే

చూశారని ఇప్పుడు అది అందరి పార్టీగా మారిందని తెలిపారు. రఫేల్ కుంభకోణంపై జేపీసీతో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## నాపై హత్యకు కుట్ర..

చేర్చడం గమనార్హం. ప్రభుత్వం కేసును తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తోందని జగన్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి వైవీ సుబ్బారెడ్డి ఓ పిటిషన్ దాఖలు చేశారు. అంతకు ముందు ఓ పిల్ దాఖలైంది. ఈ రెండు పిటిషన్లపై విచారణ వాయిదా పడటంతో జగనే స్వయంగా పిటిషన్ దాఖలు చేశారు.

## రఫేల్ వివరాలు కోర్టుకు ఇవ్వలేం: కేంద్రం

అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఈ యుద్ధవిమానాల ధర చాలా ప్రత్యేకమైనదని, దీన్ని న్యాయస్థానంతో పంచుకోలేమని అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కోర్టుకు తెలిపారు. దీంతో ఒప్పందం వివరాలను పంచుకోలేమని చెప్పే అఫిడవిట్‌ను న్యాయస్థానానికి సమర్పించాలని కోర్టు సూచించింది. దీనిపై తదుపరి విచారణను నవంబరు 14కు వాయిదా వేసింది.

రఫేల్ ఒప్పందంలో భారీ కుంభకోణం దాగిఉందని గత కొన్ని రోజులుగా ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రఫేల్ ఒప్పందం కోసం అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ డిఫెన్స్‌ను భారత ప్రభుత్వమే ప్రతిపాదించిందని ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు హోలన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. రఫేల్ ఒప్పందం వివాదం తీవ్ర రూపం దాల్చడంతో దీనిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది.

## అవినీతి వలలో ఎపి.ఐ.ఐ.సి సర్వేయర్ ...

పది చోట్ల అవినీతి నిరోధక శాఖ అదికారులు బుదవారం ఉదయం దాడులు నిర్వహించారు

రెవెన్యూ శాఖలో అవినీతి లేకుండా చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా ఎక్కడో ఒక దగ్గర ఆ శాఖ అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టి ఎ.సి.బి అదికారులకు పట్టుబడుతూనే ఉన్నారు. తాజాగా ఏపి ఐ.ఐ .సి విభాగములో అటెండర్ స్థాయి నుండి అనతి కాలంలో డిప్యూటీ సర్వేయర్ , అనంతరం సర్వేయర్ గా ఎదిగి ఆదాయానికి మించి ఆస్తిని కూడగట్టుకున్న ఆర్ .చిరంజీవిరావు ఇంటిపై అవినీతి నిరోధక శాఖ అదికారులు దాడులు నిర్వహించారు....

ఈమేరకు మాధవధార , మురళీనగర్ , ఎన్జీవోస్ కోలని వద్ద దాడులు నిర్వహించిన ఎసిబి అదికారులు పలు అతడి ఆస్తులకు సంబందించి కీలక పత్రాలను స్వాదీనం చేసుకున్నారు .

ఇందుకు సంబందించి ఎ.సి.బి డిఎస్పి రామకృష్ణ ప్రసాద్ వివరాలు వెల్లడించారు . ఎపి .ఐ .ఐ .సి సర్వేయర్ గా విదులు నిర్వహిస్తున్న ఆర్ .చిరంజీవి రావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు అతడి ఇంటిపై , అతడి బంధవులు , బిర్లా కూడలి ఎపి .ఐ .ఐ .సి కార్యాలయంలో సోదాలు నిర్వహించమన్నారు . ఈ సోదాల్లో ఎన్జీవోస్ కోలని వద్ద 200 చదరపు గజాల జి ప్లస్ -2 ఇల్లు , కప్పరాడ ప్రాంతంలో ఒక ప్లాట్ , మధురవాడ ప్రాంతంలో 80 గజాల విస్తీర్ణంలో ఒక ఇల్లు , కొత్తూరు రాంబిల్లి మండలంలో 291 చదరపు గజాల ఇల్లు , బార్య పేరుమీద 3 ఎకరాల స్థలం , అతడి పేరుమీద 1 ఎకరం స్థలం , ఎలమంచిలిలో 10 సెంట్ల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించమన్నారు . ఆస్తి విలువ ప్రభుత్వ ధర ప్రకారం సుమారు కోటి రూపాయలకు పైగా ఉంటుందన్నారు . అదేవిదంగా చిరంజీవి రావు బ్యాంక్ అకౌంట్ లలో తనిఖీ చేపడతామని అలాగే అతడు పేరు మీద ఉన్న ఒక కారుతో పాటుగా రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని తెలిపారు . ఇదిలా వుండగా 2004లో కారుణ్య నియమకం ద్వార రెవెన్యూ విభాగం ఎపి .ఐ .ఐ .సి లో తన తండ్రి ఉద్యోగం పొందిన చిరంజీవి రావు అనతి కాలంలోనే అటెండర్ స్థాయి నుండి డిప్యూటీ సర్వేయర్ , పూర్తి స్థాయి సర్వేయర్ గా విదులు నిర్వహిస్తునారని అలాగే 2017 నుండి రాష్ట్ర సర్వే సంఘం అద్యక్షుడిగా వ్యవహరిస్తూ ఉన్నతాధి కారులచే ప్రశంస పత్రాలు అందుకున్నాడు. గతంలో అడవివరం విజయరామాపురం పంచాయతీ భూముల్లో ప్రభుత్వ సర్వే నిమిత్తం విధుల్లో ఉన్న సమయంలో సుమారు 30 ఎకరాల ఇనాం భూములని 118 ఎకరాల వరకే చూపించి మిగిత భూమి ప్రయివేట్ వ్యక్తులదని చూపించడంతో చిరంజీవి రావు తో పాటుగా మరో ఐదుగురు వ్యక్తులపై ప్రస్తుతం విచారణ సాగుతుందని వివరించారు . ప్రస్తుతం విచారణ జరుగుతుందని అనంతరం ఆరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని అన్నారు . ఈదాడుల్లో శ్రీకాకుళం , విజయనగరం , విశాఖపట్నం ఎ.సి.బి ఇనస్పెక్టర్ లు గణేష్ , లక్ష్మోజి , సిబ్బంది పాల్గున్నారు .

## నాణ్యమైన ఉత్పత్తులకు కేరాఫ్ వాల్మార్ట్ ఇండియా

కిరాణాషాపులకు రిసెల్లర్లకు, హొటల్స్‌కు, రెస్టారెంట్‌లకు తదితర సంస్థలకు ఒకే చోట నాణ్యమైన ఉత్పత్తులు లభ్యమవుతాయన్నారు. దీని ద్వారా మెరుగైన ప్రయోజనం పొందుతారని అన్నారు. అంతేకాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,000 మంది ఉపాది అవకాశాలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు చిరు వ్యాపారాలకు ఉపయోగపడేలా ఇటువంటి మార్ట్‌లను ప్రోత్సహించడం శుభసూచకమని అన్నారు. సంస్థ సి.ఇ.ఓ క్రిష్‌అయ్యర్ మాట్లాడుతూ బెస్ట్ ప్రైస్ మెడరన్ హోల్ సేల్ స్టోర్‌ను పండుగ సీజన్‌లో ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. వాల్మార్ట్ ఇండియా వాల్‌మార్ట్ ఐఎన్‌సీ సంస్థ వైజాగ్‌లో తన మొట్టమొదటి బీ2బీ క్యాష్ అండ్ క్యారీ స్టోర్ "బెస్ట్ ప్రైస్" మోడ్రన్ హోల్ సేల్ స్టోర్‌ను ప్రారంభించిందన్నారు. రైతులనుంచి ఉత్పత్తులను సేకరించే విధానాన్ని చేసి కాష్ అండ్ క్యారియర్ పద్దతిని నూతన విధానాలతో మేము ముందుకు పోతున్నామన్నారు. భారతదేశంలో ఇది 23 వాల్మార్ట్ అని, ఏపీలో 4వదని అన్నారు. సరసమైన ధరకు నాణ్యమైన ఉత్పత్తులను అందజేస్తున్నామని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఉత్పత్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ సభ్యత్వం రిజిష్టర్డ్ చేసుకున్నవారికి మాత్రమే ఈ సౌకర్యం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్, మార్ట్ మేనేజర్ కామేశ్వరరావు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నోలో జాతీయ ఐక్యత దినోత్సవం

**అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించిన ఇగ్నో**

**ఐక్యత ప్రతిజ్ఞ చేయించిన ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు**



విశాఖపట్నం: భారత ప్రథమ హోం శాఖా మంత్రి ఉక్కు మనిషి శ్రీ సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రాంతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ దేశానికి చేసిన సేవల్ని అందరు గుర్తించుకోవాలని, దేశ సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవలసిన భాద్యత దేశ ప్రజల అందరిపైన ఉందని పౌరులందరూ ఆ దిశగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇగ్నో ఉద్యోగుల చేత, విద్యార్థుల చేత ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఐక్యత దినోత్సవాన్ని విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని ఇగ్నో అధ్యయన కేంద్రాలన్నింటిలో కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు శ్రీ. ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆదర్శప్రాయుడు నూకరాజు మాస్టారు



నర్సీపట్నం: నర్సీపట్నం ప్రముఖ కళాశాల అయిన శ్రీవిద్య హరిప్రసాద్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులుగా పని చేస్తున్న నూకరాజు మాస్టార్ తన సొంత సేవా సంస్థ అయిన 'సాయానికి పది రూపాయలు' అనే పేరుతో నర్సీపట్నం పరిసర ప్రాంత విద్యార్థులకు తన వంతు సాయంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈయన చేసిన సేవలు గుర్తించి బుధవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సన్మానసభ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నూకరాజు మాస్టార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 'ఐ' అనే 1 అక్షరం అనబడే నేను, 'జ్ఞానం' అనే 2 అక్షరాల కోసం, 'పుస్తకం' అనే 3 అక్షరాలను బాగా చదువుకొని, 'జీవితము' అనే 4 అక్షరాలను నిలబెట్టుకొని, 'తల్లిదండ్రులు' అనే 5 అక్షరాలను సంతోష పెట్టి, 'బంధు స్నేహితులు' అనే 6 అక్షరాలతో కలిసి ఉంటూ 'సమాజ సేవకుడు' అనే 7 అక్షరాలుగా పేరు తెచ్చుకొని, 'భారతదేశ సేవకులు' అనే 8 అక్షరాలుగా జీవించాలని సూచించారు. అనంతరం తన పుట్టిన రోజు సందర్భంగా కళాశాలలో ప్రతిభావంతులను గుర్తించి సొంత డబ్బులతో 40 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, మెటీరియల్స్ పంపిణీ చేశారు.

గత 10 సంవత్సరాలుగా నెలకు 1000 చొప్పున ఆదా చేసి ఆ డబ్బును నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోగారావు, ఉమామహేష్, రమణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మాజీ మంత్రి డా.కిల్లి కృపారాణి ,టెక్కలి టౌన్ ఇందిరాగాంధీ కూడలిలో భారత మాజీ ప్రధాని, ఉక్కుమనిషి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 34వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు, కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశానికి మార్గదర్శికులని ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి.సి.సి ప్రధాన కార్యదర్శి డా. కిల్లి రామ్మోహనరావు, మండల అధ్యక్షులు పి.ఆనంద్, కోత మధు, టి.బలరాం ,టి.బి.జి గుప్తా, ధవళ కృష్ణ, బి.లక్ష్మిపతి, కోట.శంకర్ ప్రసాద్, ధర్మారావు, మురళి, శ్రీరాములు, బుజ్జి, సుబ్బారావు పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఉత్సవాల పావనీర్ పుస్తకం విడుదల



భీమునిపట్నం: భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాలకు సంబంధించి పావనీర్ పుస్తకాన్ని భీమిలి ఇన్‌ఛార్జ్ చిక్కాల విజయ్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షడు వాసుపల్లి కొండబాబు మాట్లాడుతూ నూకాలమ్మ పండుగను విజయవంతంగా నిర్వహించేటందుకు విరాళాలు ఇచ్చిన వారికి సేవాపరంగా చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. భీమిలి టీడీపీ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ ఉత్సవ కమిటీ పండగను ఎటువంటి ఆటంకాలు లేకుండా చేసినందుకు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గిడుతూరి శ్రీనివాసరావు, కోశాధికారి క్లబ్ శ్రీను, టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కార్యక్రమం



రావికమతం: బుధవారం రావికమతం మండలం చినపాచిల గ్రామంలో అనకాపల్లి రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ విత్తనోత్పత్తి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు జి.పద్మజ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైరు దుబ్బు వేసే సయంలో మనం సాగు చేసిన రకం లక్షణాలను బట్టి పైరు ఎత్తు, ఆకు రంగు, దుబ్బు వేయడం బట్టి భౌతికంగా వేరుగా ఉండే మొక్కలను పూర్తిగా వేర్లతో సహా తీసివేయాలన్నారు.

పూతదశలో పూతకు వచ్చే వ్యత్యాసాలను బట్టి మొక్కలను పూర్తిగా తీయాలన్నారు. గింజ గట్టిపడే దశలో వెన్ను లక్షణాలు, గింజ రంగు, ఆకారం, పరిమాణం లక్షణాల్లో తేడా ఉన్న మొక్కలను సమూలంగా ఏరివేయాలని సూచించారు. ప్రస్తుతం వరి నీరు లేక ఆకులు ఎర్రిబాయారని, ఒక లీటరు నీటికి 20 గ్రాముల యూరియా, 20 గ్రాముల పొటాన్‌ను కలిపి పిచికారీ చేస్తే ఒక వారం వరకు నీటి ఎద్దడిని తట్టుకుంటుందన్నారు. అగ్గి తెగులు నివారణకు ఒక లీటరుకు 0.6 గ్రాముల ట్రైసైక్లోజోన్ కలిపి 200 లీటర్ల మందు ద్రావణాన్ని ఎకరాకి పిచికారీ చేయాలన్నారు. లేదా మారేడుపత్రి కషాయం పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు కె.ధనలక్ష్మి, ఎంపిఇఒ మాధురి, రైతులు పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



నర్సీపట్నం: సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్‌హఫీజ్ అన్నారు. బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 143 జయంతిని సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నర్సీపట్నం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పోలీసులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన జయంతిని జాతీయ ఐక్యతా దినంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ ఎస్.సింహాద్రినాయుడు, ఎస్సైలు జి.అశోక్‌కుమార్, టి.శ్రీను, ఉమామహేశ్వరరావు, సర్కిల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

# మినీ గోకులానికి దరఖాస్తులు ఆహ్వానం

నాతవరం: నవంబర్ 1వ తేదీలోగా మినీ గోకులం పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని శృంగవరం పశువైద్యాధికారి ఆడారి సాయిశంకర్ తెలిపారు. వమొదటి విడతగా పంచాయతీకి పది మినీ గోకులాలు చొప్పున మండలానికి 270 మంజూరయ్యాయన్నారు. పాడి పశువులకు నీడనిచ్చే లక్ష్యంతో షెడ్ల నిర్మాణానికి 90 శాతం రాయితీ కల్పిస్తున్నామన్నారు. లబ్ధిదారుడు 10శాతం మాత్రమే చెల్లించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# పటేల్‌కు ఘన నివాళి



విశాఖ సిటీ : వాల్తేర్ క్లబ్ ఎదురుగ ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ కంభంపాటి హరి బాబు , ఎమ్మెల్సీ మాధవ్ యూనిటీ రన్ కి జెండా ఊపి ఐక్యత పరుగుని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ బిజెపి జాతీయ కార్యదర్శి సురేష్, నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గారు ప్రజలందరి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయే వ్యక్తి అని కొనియాడారు. సర్ధార్ వల్లభ్ భాయ్ పటేల్ తన చాణక్య నీతితో 562 సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని ఒకటిగా చేసారు అన్నారు. కానీ ఒకే ఒక సంస్థానం విలీనం విషయంలో అప్పటి ప్రధాని నెహ్రు జోక్యం వలన ఇప్పటికి కూడా కాశ్మీర్ ప్రాంతం రావణకాష్టంలా కాలుతూ దేశానికి పెనుభారంగా ఉందని గుర్తు చేసారు. మన దేశానికి స్వాతంత్ర్యం రావడమనేది ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితం అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో చంద్రశేఖర్ ఆజాద్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, మౌలానా ఆజాద్ లాంటి అమరవీరులు త్యాగ ఫలాన్ని చిన్నదిగా చూపించి, స్వాతంత్ర్యం తరువాత ఏర్పడిన ప్రభుత్వాలు ఒక కుటుంబాన్ని మాత్రమే ప్రచారం చేస్తూ దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలు అన్నిటికి ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తుల పేర్లను మాత్రమే పెట్టడం జరిగింది అని అన్నారు. ఈ సంప్రదాయాన్ని సరిదిద్దే క్రమంలో మోడీ ప్రధానమంత్రి అయిన వెంటనే గాంధీజీ జన్మదినమైన అక్టోబర్ 2ను స్వచ్ఛత దివస్ గాను, దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినమైన సెప్టెంబర్ 25ను అంత్యోదయ దివస్ గాను, సర్దార్ వల్లభ్ భాయ్ జన్మదినమైన అక్టోబర్ 31ను రాష్ట్రీయ ఐక్యత దివస్ గాను పాటిస్తూ ప్రపంచంలోనే అతి ఎత్తైన సర్దార్ వల్లభ్ భాయ్ భవ్య విగ్రహాన్ని నిర్మించి, ఆ విగ్రహాన్ని ప్రధాన మంత్రి స్వయంగా ఆవిష్కరించడం జరిగింది అని తెలియచేసారు.

ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించారు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్‌గా వ్యవహరించారు అని తెలిపారు. అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడానికి కృషి చేసి అందుకు సహకరించని వారి మీద మిలటరీ చర్యలకు కూడా వెనుకాడకుండా ఈనాటి భౌగోళిక భారత దేశం ఏర్పడటానికి ముఖ్య కారకులయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుజరాత్‌లో ఏర్పాటు చేసిన 182 మీటర్ల ఎత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశివిశ్వనాథ్ రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, సుబ్బరామి రెడ్డి , బుద్ధ లక్ష్మీ నారాయణ, జగపతి రాజా బహదూర్, బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు సురేంద్ర మోహన్ , నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడను విజయవంతం చేయాలి

రోలుగుంట: అసంఘటిత కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వచ్చే నెల 4న సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి ప్రభుత్వం ఆదేశించిన ధర పెరిగిన గుడ్లను సరఫరా చేయకూడదని, తమను తప్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవప్రయాస పథకం అమలును ప్రభుత్వం విరమించుకునే విధంగా ఆందోళనలు చేస్తామన్నారు.

నవంబర్ 4న అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నామని, దీన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యటిఐ ఉపాధ్యక్షుడికి గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్ : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (యుటిఐ) ఉపాధ్యక్షుడు, యుటిఐ మ్యూచ్యూవల్ ఫండ్ విభాగం సీనియర్ మేనేజర్ బి.కె.బారిక్ యుటిఐ 'మ్యూచ్యువల్ ఫండ్ పై ఆర్థిక నిపుణుల ఆలోచనలపై' జరిపిన అధ్యయనానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మార్కెటింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.జోత్స్న పర్యవేక్షణలో డాక్టర్ బి.కె.బారిక్ తన పరిశోధనలు జరిపారు. భారతప్రభుత్వం యుటిఐ పై తీసుకువచ్చిన సంస్కరణల ప్రభావం, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో యుటిఐ మ్యూచ్యువల్ ఫండ్ వృద్ధి, పోటీకి ఎదుర్కొని నిలవడం అనే అంశాలపై తన పరిశోధన జరిపినట్లు డాక్టర్ బారిక్ తెలిపారు. ఆర్థిక రంగంలో 25 సంవత్సరాల అనుభవం గల డాక్టర్ బారిక్ వంటి వారు పరిశోధనలకు ఆసక్తి చూపడం, విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా పేర్కొన్నారు.

## విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి

**అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి**

విశాఖపట్నం :- జివియంసిలో అనేక సంవత్సరాలు విధులు నిర్వర్తిస్తూ రిటైర్ అవుతున్న వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఆకాంక్షించారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైరవుతున్న 5 మందిని బుధవారం ఆయన అభినందించి సన్మానించారు. జి కరుణాకరరావు శానిటరీ ఇన్‌స్పెక్టర్, డి.యాజులు, కె.సూరి పి.హెచ్ వర్కర్లు, జి.క్రిష్ణ పి.హెచ్.సి, కె.యల్లయ్య మజ్దూర్ రిటైర్అయ్యారు. అందరి విశ్రాంతజీవితం ఆరోగ్యంగా ఆనందంగా గడవాలని భగవంతుడు సంపూర్ణఆయురారోగ్యాలను ప్రసాదించాలని పేర్కొన్నారు. విధుల్లో చేరిననాడు పదవీవిరమణ తప్పదని తెలిపారు. జివియంసికి చేసిన సేవలు అభినందనీయంగా వెల్లడించారు. రిటైర్ అయిన ఉద్యోగులకు శాలువ, మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారికి జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదరిక నిర్మూలనే ఇందిరమ్మ లక్ష్యం



విశాఖపట్నం: పేదరిక నిర్మూలనే ఇందిరమ్మ లక్ష్యమని ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ చిత్రపటానికి, జైలు రోడ్డులో విగ్రహానికి, అల్లిపురంలోని విగ్రహానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఇందిరమ్మ తండ్రి జవహర్‌లాల్ నెహ్రూను ఆంగ్లేయ పాలకులు జైలులో ఉంచిన కాలంలో ఇందిరమ్మకు ఒక లేఖను రాశారు. ఆ లేఖను చూసిన ఇందిరమ్మ పసి హృదయం ఒక్కసారిగా స్పందించి దేశం కోసం నేనూ కూడా పోరాటం చేయాలని తలచి తన తోటిపిల్లలందరితో వానరసేన పేరుతో ఉద్యమానికి నాంది పలికారని చెప్పారు. నాటి నుండి మరణించేవరకు కూడా ఈ దేశానికి ఇందిరమ్మ అంకితమయ్యారని అన్నారు. ఇందిరమ్మ హయాంలో కులమతాలకు అతీతంగా పాలన సాగిందని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ ప్రధానమంత్రులు అందరూ కూడా భిన్నత్వంలో ఏకత్వంగానే పాలన కొనసాగించారని నేడు బీజేపీ నేత నరేంద్రమోదీ పాలన అందుకు భిన్నంగా కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు బ్యాంకుల జాతీయకరణ, రాజాభరణాలు రద్దు వంటి ప్రతిష్ఠాత్మకమైన నిర్ణయాలు తీసుకుని దేశ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, సీనియర్ నేత వజ్జిపర్తి శ్రీనివాస్, పీసీసీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు కంటుమచ్చు తాతారావు, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, గుత్తుల శ్రీనివాసరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, చిన్నారావు, వెంకటరావు, కాంగ్రెస్ నాయకులు కర్రి రామారెడ్డి, మళ్ల ఈశ్వరరావు, మసేనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తడి-పొడి చెత్త విభజన, సేకరణపై అవగాహన పెంపొందించుకోవాలి

**- హొటలీర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డా.యస్.ఏ రెహమాన్**



విశాఖపట్నం : ప్రజలు, కమర్షియల్ ఏరియా ప్రాంతవాసులు తడి-పొడి చెత్త విభజన, సేకరణపై అవగాహన పెంపొందించుకోవాలని హొటలీర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు యస్.ఏ రెహమాన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2019 నిబంధనలపై ప్రజలు చైతన్యవంతం కావాలని బుధవారం డైమండ్ పార్కు, ద్వారకానగర్, యాతపేట నెహ్రూ బజార్‌లలో పర్యటించారు.

హొటలీర్స్ అసోసియేషన్ కార్యదర్శి సీతారామయ్య, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, రెండవజోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, సోషల్ వర్కర్ పుణ్యవతి, సాధికార మిత్రులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్‌సుందర్, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## విమర్శలకు తావిస్తుంది

ప్రధాని నరేంద్ర మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో సర్దార్ పటేల్ విగ్రహావిష్కరణోత్సవం అనేక ప్రత్యేకతలు, విశేషాలతో అందరినీ ఆకర్షిస్తున్నది. ఉక్కుమనిషి మనిషిగా ఖ్యాతిగాంచిన పటేల్ విగ్రహం (ఏకతా విగ్రహం) ప్రపంచంలోనే అతిపెద్దది. వేలాది టన్నుల ఇత్తడి, ఇనుము, ఉక్కుతో పాటు, లక్షా 80 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్, సిమెంట్ వాడుతున్నారు. 182 అడుగుల ఎత్తుగల ఈ విగ్రహ నిర్మాణానికి వ్యయం 2,989 కోట్లు. 180 కిలో మీటర్ల ప్రచండ వేగంతో వీచే గాలికైనా, రిక్టర్ స్కేల్‌పై 6.5 నమోదైన భూకంపం వచ్చినా తట్టుకునేవిధంగా ఈ విగ్రహా న్ని పటిష్ఠంగా నిర్మించారు. నర్మదా నది మధ్యలో ఓ దీవిపై ప్రతిష్ఠిస్తున్న విగ్రహం దగ్గరికి పోవటానికి వంతెననూ, పడవ సౌకర్యాన్ని కల్పించారు. ఈ ఎత్తయిన విగ్రహానికి నివాళు లు అర్పించేందుకు వీలుగా ఒకేసారి 200 మంది టూరిస్టులను మోసు కెళ్లే లిఫ్టులను ఏర్పాటుచేశారు. అతి భారీ నిర్మాణాలకు పేరుగాంచిన చైనాలో పెద్దదైన స్ప్రింగ్ టెంపుల్ నిర్మాణానికి ఆ దేశం పదకొండేండ్లు తీసుకుంటే, మోదీ 33 నెలల్లోనే పూర్తిచేసి ఔరా అనిపించారు. ఇప్పటిదాకా అమెరికాలోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, చైనా, జపాన్‌లోని విగ్రహాలే ప్రపంచంలో అతి ఎత్తయిన విగ్రహాలుగా పేరుగాంచాయి. ఇప్పుడు గుజరాత్‌లోని పటేల్ ఏకతా విగ్రహమే అతిపెద్దదిగా ప్రపంచదృష్టిని ఆకర్షిస్తున్నది. ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఏకతా విగ్రహం దశాబ్దాలుగా వివాదాస్పద నర్మదా ప్రాజెక్టు పరిసరాల్లో ఉండటం విశేషం. దీనికోసం ఆ ప్రాంతంలోని వగాడియా గ్రామంలో 1500 జనాభా నిర్వాసితులయ్యారు. పటేల్ విగ్రహం ప్రతిష్ఠాపన కోసం వేలకోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం వగాడియా గ్రామస్థులకు మాత్రం పునరావాసం కల్పించలేదనే విమర్శలున్నాయి.

ఇప్పటికీ వారు జీవనోపాధి కోల్పోయి అల్లాడుతున్నారు. అంతేగాకుండా దశాబ్దాలుగా నర్మదా ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న ఆదివాసుల నిర్వాసిత సమస్య ఉండనే ఉన్నది. నర్మదా ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఆ ప్రాంత ప్రజల తాగు, సాగునీటి సమస్యను ఇంకా పరిష్కరించలేదు. దీంతో ఆ ప్రాంతంలోని 22 గ్రామాల సర్పంచులు మోదీ విగ్రహావిష్కరణ ఉత్సవాన్ని బహిష్కరిస్తున్నట్లు ఓ బహిరంగ లేఖ కూడా రాశారు. దీన్నిబట్టి వారి సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో ఊహించుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే 70 గ్రామాల ప్రజలు 75 వేల మంది విగ్రహావిష్కరణ రోజున తమ ఇండ్లపై నల్ల జెండాలు ఎగరేసి, తమ ఇండ్లల్లో అన్నం వండుకోకుండా నిరసన వ్యక్తం చేస్తామని ప్రకటించారు. సర్దార్ పటేల్ బతికే ఉంటే- మా సమస్యను చూసి కంటనీరు పెట్టుకునే వాడని అంటూ ఆదివాసులు మోదీ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని, పాఠశాలలు, వైద్యశాలలు నిర్మించాలనీ, మంచినీరు అందించాలని అడుగుతున్నారు. మేం మోదీని మా ప్రాంతానికి ఆహ్వానించటం లేదు. పిలువకున్నా విగ్రహావిష్కరణకు వస్తే, పిలువని పేరంటానికి వచ్చిన దుష్ట అతిథిగా గ్రామాల్లో బంద్ పాటిస్తామంటున్న ఉత్తర గుజరాత్‌లోని గిరిజనులది ధర్మాగ్రహమే అనక తప్పదు. స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి దాదాపు 550 పైచిలుకు సంస్థానాలుండేవి. బ్రిటిష్ వారు పాలనా పగ్గాలను మనకు అప్పగించి నిష్క్రమించినా హైదరాబాద్, కశ్మీర్, జునాగఢ్ లాంటి చిన్నా, పెద్ద సంస్థానాలెన్నో ఇండియన్ యూనియన్‌లో కలువటానికి నిరాకరించాయి. అలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో దేశ హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సర్దార్ పటేల్ సంస్థానాలన్నింటినీ విలీనం చేయటంలో నిర్వహించిన పాత్ర చరిత్రాత్మకం. భారత ఉపఖండాన్ని ఏకం చేయటంలో సర్దార్ దృఢ దీక్ష మరువరానిది.

ఆ నేపథ్యంలోంచే ఆయన ఉక్కుమనిషిగా దేశ ప్రజలచే మన్ననలందుకున్నారు. అయితే ఐక్యతకు చిహ్నంగా, స్ఫూర్తిగా సర్దార్ పటేల్‌ను చెబుతూ మోదీ చేపట్టిన ఈ ప్రాజెక్టుపై మాత్రం ఆది నుంచీ విమర్శలు వెల్లువెత్తుతుండటం విశేషం. ఏకతా విగ్రహప్రతిష్ఠాపనతో మోదీ దేశంలో అనైక్యతకు పునాదులు వేశారని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. ఏకతా విగ్రహం పనులు శరవేగంగా సాగుతున్న కాలంలోనే గుజరాత్ నుంచి వేలాదిమంది వలస కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి అక్కడినుంచి తరిమేసే పరిస్థితులు ఉత్పన్నం కావటం గర్హనీయం. అంతేకాకుండా మేక్ ఇన్ ఇండియా అని గొప్పలు చెప్పే మోదీ ఈ విగ్రహ నిర్మాణంలో చైనా కార్మికులనే వినియోగించటం విడ్డూరమమనే విమర్శలున్నాయి. సర్దార్ పటేల్ తన జీవిత కాలమంతా దేశ ఐక్యత కోసం పాటుపడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి పునాదులు వేస్తే, నరేంద్ర మోదీ మెజార్టీ వాదానికీ, ఏకరూప వాదానికీ తెరతీస్తుండటం, దానికి పటేల్ విగ్రహాన్ని వాడుకోవటం విమర్శలకు తావిస్తున్నది.

## ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

### రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం కార్యదర్శి నాగార్జున రెడ్డి

విశాఖ సిటీః మానవత్వం మరిచి ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ జగన్ కుటుంబ సభ్యులపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం కార్యదర్శి నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కుట్ర, హత్యా రాజకీయాలపై కేంద్ర ప్రభుత్వం సీబీఐచే కేంద్ర స్థాయిలో విచారణ జరిపించాలని నాగార్జున డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రముఖ హెటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాగార్జున రెడ్డి మాట్లాడారు. జగన్‌పై జరిగిన హత్యాయత్నం వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తం ఉందని నాగార్జున పేర్కొన్నారు. జగన్‌పై దాడి ఉదంతంతో స్వతంత్ర వ్యవస్థతో కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిందితుడు శ్రీనివాస్‌కు హార్ట్ ఎటాక్ పేరుతో తెలుగుదేశం హైడ్రామా ఆడుతోందని చెప్పారు. వైకాపా నాయకుడు జగన్‌పై హత్యా యత్నం జరిగిందని చెబుతుంటే టీడీపీ ఎందుకు భుజాలు తడుము కుంటోందని వైకాపా నాయకుడు శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న టిడీపీ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో వీరికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నేత రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి పటేల్ అందించిన సేవలు అనిర్వచనీయం



విశాఖపట్నం: భారత దేశానిన సమైక్యంగా నిలపడంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అందించిన సేవలు మరువలేనివని పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు తెలిపారు. బుధవారం ఉదయం ఆర్.కె. బీచ్ వద్ద సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్లమెంటు సభ్యుడు. క. హరిబాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సంస్థానాలన్నిటినీ కలిపి సమైక్య భారత దేశంగా నిలిపారన్నారు. జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. సమాజానికి కొన్ని వర్గాల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని, వాటిని అధిగమించి పురోగతిని సాధించాలన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి మాధవ్, విఎంఆర్‌డిఎ వైస్ చైర్మన్ బసంత కుమార్ ప్రసంగించారు. తదుపరి కళీమాత ఆలయం నుండి పార్క్ హెటల్ వరకు రన్‌ఫర్‌యూనిటీ నిర్వహించారు. అంతకు ముందు సర్క్యూట్ హౌస్ దగ్గరలోని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ విగ్రహానికి పార్లమెంటు సభ్యులు హరిబాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎంఎల్‌సి మాధవ్, విఎంఆర్‌డిసి వైస్ చైర్మన్ బసంతకుమార్, తదితరులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా డిఆర్ఇ., డిఇఓ, డిడి (సోసషల్ వెల్ఫేర్) పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం



విశాఖ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని విశాఖపట్నం సిటీ పోలీసులు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఈ సమైక్యత సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కృషిని గుర్తు చేస్తుందని అన్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జన్మ దినోత్సవాన్ని జాతీయ సమైక్యతా దినోత్సవంగా దేశం పాటిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఫ్రాన్స్ విమాన ఇంజిన్ సమాచారం దొంగిలించిన చైనా..!




వాషింగ్టన్: వాణిజ్య విమానాలకు సంబంధించిన కీలక సమాచారాన్ని తస్కరిస్తున్నారని ఇద్దరు చైనా ఇంటెలిజెన్స్ అధికారులపై అమెరికాలో కేసులు నమోదు చేశారు. కొన్నేళ్లుగా వీరు అమెరికా రహస్యాలను చైనాకు చేరవేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. జియాంగ్‌సు ప్రావిన్స్ మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీలో పని చేస్తున్న ఝూ రాంగ్, చై మెంగ్‌లుగా వీరిని గుర్తించారు. వీరితో పాటు మరికొందరు చైనా జాతీయులు కూడా ఉన్నట్లు అమెరికా అధికారులు గుర్తించారు. వీరిలో చాలామంది ఇంటిలిజెన్స్ అధికారులు, హ్యాకర్లు, ప్రైవేటు కంపెనీల్లో వ్యక్తులు ఉన్నారు. వీరంతా గత ఐదేళ్ల నుంచి ఆయా కంపెనీల కంప్యూటర్లలోకి చొరబడి సమాచారాన్ని దొంగిలిస్తున్నారని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రకటనలో పేర్కొంది.

రహస్య సమాచారమే లక్ష్యం..

అమెరికా రక్షణ సమాచారమే లక్ష్యంగా వీరు పనిచేస్తున్నట్లు జస్టిస్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ముఖ్యంగా కమర్షియల్ విమానాల టర్బోఫ్యాన్ ఇంజిన్ సమాచారం, మేధో సంపద, రహస్య సమచారం, వ్యాపార సంబంధ వివరాలు వీరు సేకరిస్తున్నారు.

జనవరి 2010 నుంచి మే2015వరకు వాణిజ్య విమానానికి సంబంధించిన టర్బోఫ్యాన్ ఇంజిన్ సమాచారాన్ని తరలించారు. ఫ్రాన్స్‌కు చెందిన ఓ విమాన తయారీ సంస్థ, చైనాలోని ఓ సంస్థ, అమెరికా సంస్థతో కలిసి ఈ ఇంజిన్‌ను అభివృద్ధి చేస్తోంది. కానీ చైనా ఇంటిలిజెన్స్‌కు ఝూ, మెంగ్‌లు తమ బృందంతో కలిసి ఆ సంస్థకు చెందిన అరిజోనా, మస్సాచుసెట్స్ కార్యాలయాల్లోని కంప్యూటర్లను హ్యాక్ చేశారు.

జియాంగ్‌సు ప్రావిన్స్ మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ సంస్థకు చెందిన ఓ ఇంజినీర్ జెట్ విమానాల ఇంజిన్ సమాచారాన్ని తస్కరిస్తుండగా సెప్టెంబర్ నెలలో అరెస్టు చేశారు. ఆ సమయంలో టర్బోఫ్యాన్ ఇంజిన్ సమాచార చౌర్యం విషయం అధికారులకు తెలిసింది.

## కవి సమయం

### సత్పురుషులు

తమ పనులను కూడా విడిచి
పరుల కార్యములను చేయువారు సత్పురుషులు
తమకు కార్యభంగము కలుగక
పరుల కార్యములను చేయువారు మధ్యములు
తమ కార్యముల కొరకు
పరుల కార్యములను భంగం చేయువారు రాక్షసులు
తమకు ఏ ప్రయోజనం లేకున్నా
పరుల కార్యములను భంగం చేయువారు నామరహితులు
పుట్టలోని చెదవలె నిరర్థకులు
అతి పవిత్రము, నశ్వేరము, దుర్లభము
మానవ జన్మకు సార్థకము, దివ్యత్వము
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యము

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : ఆశ్వయుజ; తిథి :బహుళ అష్టమి ఉ.9.36; ఆశ్లేష రా.2.15; మ.వ.3.49ల 5.19.

గురువారం 01-11-2018

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.

e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ప్రత్యర్థులు ఎత్తులు తెలిసేదాకా మీ నిర్ణయాలను వెల్లడించక పోవడం శ్రేయస్కరం.వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలను ఇస్తాయి,

# బాబాను దర్శించిన యోగులు

## సంకీర్తన



శ్రీ చంద్రయోగి

చంద్రయోగి అనే మాట వినగానే ఆమెకు చిన్నప్పుడు స్వప్నంలో ఒక మహర్షి కనిపించి 'ఇది చంద్రయోగి ఆశీర్వాదం! తప్పక ఫలిస్తుంది... నీవు నా దగ్గరికి వస్తావు' అని చెప్పిన మాటలు ఒక్కసారిగా శారదాదేవి మనస్సులో మెదిలాయి. 'ఆ ఐదుగురు యోగులు తపస్సులోనే ఉంటారు. నీవు కోరుకున్న యోగి ఎదుట కూర్చొని మంత్రజపం చేసి సిద్ధి పొందు' అని మహరాజ్ తపస్వి ఆశీర్వదించారు. ఆయన చెప్పిన విధంగా శారదాదేవి చంద్రయోగి సన్నిధిలో కూర్చొని, కొన్ని చోట్ల జపం చేసింది.

ఇలా ఆరు సంవత్సరాలు సిద్ధపురుషుల మధ్య ఆమె యోగినిగా జీవితం గడిపింది. ఒకనాడు ఆ యోగీశ్వరుల శిష్యుడైన సద్గురుమహరాజ్ తపస్వి వచ్చి, 'రాధా! నేను చెప్పిన మాట శ్రద్ధగా ఆలకించు, గురువుగారి ఆజ్ఞను నీకు చెప్తున్నాను. నీకు చెప్పవలసిన ఆధ్యాత్మిక విషయాలన్నీ చెప్పటం అయింది. ఇక నీవు నీ స్థానమునకు బయలుదేరవచ్చు. నీవు చేయవలసిన పనులు ఎన్నో వున్నాయి. అదీకాక త్వరలో నీ ఇష్టదైవము లోకోద్ధరణకై అవతరించి రానున్నారు! నీవు ఇంక ఆ స్థానమునకు పోవలసిందే. తప్పదు' అని చెప్పారు. అలా అనగానే శారదాదేవి 'గురవర్యా! నేను ఇంతకాలము ఇక్కడి ఉంటే చివరకు ఈ మాటేనా మీరు చెప్పవలసినది? నాకు మరి తరించే మార్గము లేదా?' అని వారి పాదాలు పట్టుకున్నది.

అప్పుడు తపస్వి మహరాజ్ ఆమెతో 'బిడ్డా! లే, నీవు ఏడవవద్దు. నీ గోపాలుడు ఆ రూపంలో దర్శనమివ్వడు. వేరే రూపంలో దర్శనమిస్తాడు! కావున నీవు నీ స్వస్థలమునకు వెళ్ళవలసినదని గురువుల ఆదేశము. నీవు వెళ్ళి పరమాత్మను తెలుసుకొని ఆయన సేవలో ధన్యత్వము పొందు' అని ఆశీర్వదించారు. ఆమె కొన్నాళ్ళ క్రితం నేపాల్ వెళ్ళి పశుపతినాథుణ్ణి సందర్శించుకున్నది. ఆ స్వామి సత్యమైన దేవుడని, మానవరూపంలో దర్శనమిచ్చి కోరికలు నెరవేరుస్తాడని విని, ఆమె గండకీనదిలో స్నానం చేసి మూడు రోజులు ఉపవాసం చేసి, ఆ ఆలయంలో నిదురించింది. మూడవరోజు కలలో పశుపతినాథుడు వృద్ధ బ్రాహ్మణరూపంలో ఒంటినిండా విభూతి పూసుకొని, అతిమనోహరమైన తేజస్సుతో సాక్షాత్కరించి 'బిడ్డా! నీవు మూడు రోజులుగా ఉపవాసం వుండి ప్రార్థిస్తున్నావు. అది నాకు బాధగా వుంది. నీవు కోరిన మూర్తి ఆ రూపంలో నీకు దర్శనమివ్వడు. విశ్వకల్యాణార్థమై వేరే రూపంలో ఆయన రానున్నారు. అది సామాన్యమైన అవతారము కాదు. సత్యధర్మ శాంతి ప్రేమలే తన ఆయుధములుగా చేసుకొని, ధర్మ సంస్థాపనార్థమై ఈ లోకమునే తన హస్తగతము గావించుకుంటారు. అది అతీతమైన అవతారము! నీవు వారిని చేరుకొని, వారి సన్నిధిలో ఉంటావు! ఇక దీక్ష విరమించి ఆహారం తీసుకో!' అని చెప్పి అదృశ్యమయ్యాడు.

ఆవిషయం శారదాదేవి తపస్వి మహరాజ్‌కి చెప్పి 'సాక్షాత్తు పరమేశ్వరుడే ఆ విధంగా చెప్పాడు. తపోధనులైన మీరు కూడా ఆ విధంగానే చెప్తున్నారు. ఇంక నాకు వేరే గత్యంతరం లేదా?' అని వేడుకోగా ఆయన 'పోయిరా బిడ్డా! మరియొకమారు ఇక్కడకు రాదలచినా ఈ దారి నీకు దొరకదు. ఇక్కడికి వచ్చిపోయినవారు మరల రాలేదు' అని చెప్పారు. ఆమె ఈ యోగులకు, ఋషులకు నమస్కారములు చేసి, ముఖ్యంగా తనకు ఆశీర్వాదం పంపిన చంద్రయోగి గురువుకు ప్రణామములు చేసి వెనుకకు బయలుదేరింది. మరల సొరంగ మార్గంలో పర్వతం ఇవతలకు వచ్చి, అరణ్యం, నది, ద్వారకాకొండలు దాటి మానవలోకానికి వచ్చింది.

కొన్ని సంవత్సరాల తరువాత శారదాదేవి ప్రశాంతినిలయం చేరుకొని భగవాన్ బాబా వారి చేత 'పెద్దబొట్టు' అని పిలువబడుతూ ప్రశాంతినిలయంలో బాబా ఆశ్రమంలో దివ్యజీవనం గడపసాగింది. పెద్దబొట్టు తనకు సత్యసాయినాథుడు తన గోపాలుడుగా దర్శనమిస్తే బాగుండునని ఎంతగానో ఆరాటపడుతుండేది. స్వామి ఎప్పుడైనా దగ్గరగా వచ్చి నిలబడినప్పుడు ఆమె మెల్లగా స్వామి పాదాలు పట్టుకొని 'త్వమేవ మాతా చ పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ, త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ, త్వమేవ సర్వం మమ దేవదేవ! త్వమేవ శరణం మమ హృదయవాసి!' అని మ్రొక్కేది.

...సశేషం



బాబ్జి

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చినరాజప్ప

పెద్దాపురం: ప్రతి పేదవాడికి సొంతింటి కల సాకారం చేయడానికి ప్రభుత్వం ఎన్టీఆర్ గృహాలు పథకం కింద ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. బుధవారం మండలంలో గుడివాడ గ్రామంలో రూ. 55 లక్షల నిధులతో నిర్మించిన అభివృద్ది పనులకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. వీటిలో 30 లక్షలతో కమ్యూనిటీ భవనం, 20 లక్షలతో సిసీ రోడ్లు, రూ. 5 లక్షలతో పాఠశాల అదనపు తరగతి గది ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ అంబటి సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు. ఇచ్చిన హామీలను 90 శాతం ప్రజలకు ఇచ్చిన హామీలనునెరనెరవేర్చామని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామ ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుందరపల్లి శివనాగరాజు, ఎంపిపి గుడాల రమేష్, గుడా సంస్థ చైర్మన్ ఎలిశెట్టి నాని, కొత్తెంకోటి, కమ్మిన సుబ్బారావు, పంచాయతీ రాజ్ డి.ఇ హరినాథరావు, మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దవులూరికి అభినందనల వెల్లువ

పెద్దాపురం: పెద్దాపురం నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కో ఆర్డినేటర్‌గా దవులూరి దొరబాబు నియామకం ఖరారు కావడంతో నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి అభిమానులు బుధవారం ఉదయం స్థానిక వైభవ్ కాంప్లెక్స్‌లో గల వైఎస్‌సిపి కార్యాలయానాకి తరలివచ్చి దొరబాబుకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఇంతవరకు టిడిపి జరిపిన అరాచకపాలనకు చరమ గీతం పాడి, రాజన్న రాజ్యం తెచ్చుకొని జగనన్నని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత మన అందిరపైన కలదని దాని కొరకు నిరంతరం మనం కృషిచేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో దెవులూరి సుబ్బారావు, జాన్ మోజస్, గోలివెంకటఅప్పారావు, భారీ సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లాడి

యానాం: స్థానిక ఓల్డేజ్ హెూం సమీపంలో కనకదుర్గమ్మ దేవాలయ కమిటీ ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్మఅయక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించి సహబంతి బోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, కమీషనర్ జి . గౌరిసరోజ పాల్గొని భోజనం చేశారు. యానాం పరిసర ప్రాంతాలనుండి వేలాదిమంది ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ముస్లీంల సంక్షేమానికి కట్టుబడి వున్నాం

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: ముస్లీంల సంక్షేమానికి కట్టుబడి వున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఆది నుంచి ముస్లీంలు టిడిపీకి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ముస్లిం సంక్షేమానికి కృషిచేస్తున్నారని కొనియాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌ను ముస్లీంలు ఘనంగా సత్కరించారు. మైనార్టీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. గత ఎన్నికల్లో అండగా నిలిచి ఘన విజయం అందించిన ముస్లీం రుణం తీర్చుకుంటామని ప్రకటించారు. పేద ముస్లీంల అభ్యున్నతికి కృషి చేస్తామని బరోసా ఇచ్చారు. ఈ సమస్యలు ఉన్నా వెంటనే ఫోన్ ద్వారా తెలియచేయవచ్చన్నారు. ఈ కారక్రమంలో ఫయాజ్ రెహమాన్, హనీఫ్ పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం జీవితాన్ని త్యాగం చేసిన సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్

## శాసనమండలి సభ్యుడు పీవీఎన్ మాధవ్




విశాఖపట్నం: దేశ సమైక్యత కోసం జీవితాన్ని త్యాగం చేసిన సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ సూచించిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని శాసనమండలి సభ్యుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో విశాఖలోని వి ఎస్ కృష్ణ కళాశాలలో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన భగత్ సింగ్, అల్లూరి సీతారామ రాజు, భుక్తేశ్వర్ దత్వా, రాజ్ గురు, సుఖ్‌దేవ్ వంటి వారిని గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. 565 రాజ్యాలను భారతదేశంలో విలీనం చేస్తూ సర్దార్ పటేల్ తీసుకున్న నిర్ణయం అత్యంత కీలకమైనదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో సహాయ సంచాల కుడు శ్రీనివాస మహేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఏక్తా దివస్ ను ప్రతి సంవత్సరం జరుపుకోవలసి ఉందని తెలిపారు. దేశంలో సివిల్ సర్వీసులను దేశంలో ప్రారంభించడం సర్దార్ పటేల్ కృషి వల్లే జరిగిందని గుర్తుచేశారు. విద్యార్థులు సర్దార్ పటేల్ అందించిన దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య జీఎస్ఎన్ రాజు అన్నారు. చదువుతో పాటు మాతృభూమి రుణం తీర్చుకోవడమే విద్యార్థులు ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన వ్యాఖ్యానించారు. సెంటర్ ఫర్ సార్క్ స్టడీస్ సహాయ సంచాలకుడు డాక్టర్ వి శ్రీమన్నారయణ మూర్తి మాట్లాడుతూ ట్రావెంకోర్, జోధ్‌పూర్, జునాఘఢ్, జమ్మూ కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో సర్దర్ పటేల్ తీసుకున్న కీలక నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. భారత దేశానికి సర్దార్ పటేల్ అందించిన సేవలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తన ప్రసంగంలో కొనియాడారు. విద్యార్థులకు రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీల విజేతలకు ఎమ్మెల్సీ మాధవ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# ఇందిరాకు ఘననివాళి

యానాం: సెక్యూరిటీ సిబ్బంది చేతులలో బలి అయిన ఉక్కుమహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధి వర్దంతి వేడుకలలో నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం ఉదయం స్థానిక జిఎంసి బాలయోగి రోడ్డు మార్గంలో ఇందిరాగాంధి శిలావిగ్రహానికి, 216 జాతీయ రహదారిలో ఉన్న నిలువెత్తు కాంస్య విగ్రహానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి గౌరీసరోజ, ఎస్‌పి నితిన్ గోహల్, విద్యాశాఖాధికారి కాలేసాయినాధ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో పలు పార్టీలకు చెందిన నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారుల తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉగ్రవాదం నశించాలి, ప్రపంచ శాంతికి అందరూ కృషిచేయాలంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ యానాం పురవీధలలో తిరిగి పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత, సమగ్రత, భద్రత కోసం పాటుపడదాం

## - అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

విశాఖపట్నం : జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా సర్దార్‌వల్లభాయి పటేల్ 143వ జన్మదినోత్సవం సందర్భంగా ఐక్యతా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో అధికారులు, సిబ్బందితో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను బుధవారం చేయించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సమగ్రత, భద్రత పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తతతో ఉండాలని కోరారు. తొలుత సిరిపురం కూడలిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం ఆర్.కె.బీచ్.లో రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంపిపిపై ఆరోపణలు అవాస్తవం

కొయ్యూరు: ఈ నెల 29న కొయ్యూరు ఎంపిపి గొలిసింగి సత్యనారాయణపై కొంత మంది రాజకీయ నాయకుల ప్రమేయంపై ఆయన భూ కబ్జాదారులు, అవినీతి పరుడు అన్ని ధర్నా చేశారని, ఇది వాస్తవం కాదని కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయతీ మర్రివాడ, దొడ్డవరం, గుడ్లపల్లి గ్రామస్థులు తెలిపారు. మా యొక్క పంచాయతీలో సిసిరోడ్డులు పూర్తిస్థాయిలో అభివృద్ది జరిగిందన్నారు. హౌసింగ్ విషయంలో కూడా అందరికి రాజకీయ అతీతంగా ఇళ్లు మంజూరు చేయిస్తున్నారన్నారు. చేసిన అవినీతికి తావు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పంచాయతీ ప్రెసిడెంట్ ఉన్న రోజుల్లో జరగని అభివృద్ధి పదవి కాలం పూర్తి జరిగిన తర్వాత ఎంపిపి అభివృద్ధి చూడలేక ప్రతిపక్షాలు కుట్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ఎంపిపి కుటుంబ తాలుకా భూములు స్వర్జితమన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# దీపావళికి దుస్తులు, పంచదార, బియ్యం పంపిణి

## - మంత్రి మల్లాడి

యానాం: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పుదుచ్చేరి ప్రభుత్వం లబ్ధిదారులకు దుస్తులు, పంచదార, బియ్యం పంపిణీచేయనున్నట్లు మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఎర్రాగార్డెన్స్‌లోని ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి అధ్యక్షతన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రెడ్ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్క కార్డుకి 1250 రూపాయాలు, పసుపురేషన్ కార్డుకి రూ. 675, వికలాంగులకు 500 రూపాయలు చొప్పున, ఎస్సీ కుటుంబాలకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి దుస్తులు నిమిత్తం రూ. 500 చొప్పున ఇవ్వనున్నామన్నారు. పంచదార, దుస్తులకు వారియొక్క అకౌంట్లకు రూ. 800లు నగదు వేయనున్నామన్నారు. చేపలవేట నిషేధ కాలానికి మత్స్యకారులకు దుస్తుల స్కీమ్‌లో 2500 రూపాయలు 21వేల కుటుంబాలకు ఇవ్వనున్నామన్నారు. వారియొక్క అకౌంట్లకు శుక్రవారంలోగా జమచేస్తామన్నారు. పుదుచ్చేరిలోని లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయాల వలన స్కీమ్‌లు అమలుజరగడం లేదన్నారు. ప్రతి స్కీమ్‌ను కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కనకాలపేటలోని రెవెన్యూలాండ్ పిప్‌డిక్ పాతరేట్లకు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ విషయంపై కాబినెట్‌లో చెప్పడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన నిధులు విడుదలచేయడానికి నిర్ణయించారన్నారు.

డిఎస్‌పిసి ఇవ్వవలసిన పరిహారం కేబినెట్‌లో చర్చించామని దానికి రూ. 9 కోట్లు మత్స్యకారులకు ఇవ్వడానికి ఒప్పుకున్నారన్నారు. ప్రపంచ మత్స్యకారల దినం (నవంబర్ 21) సందర్భంగా జమచేస్తామన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు పొందినవారికి వారియొక్క ఆధారాలు తీసుకున్న తరువాత డబ్బు జమచేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుకి రూ. 4 వేలు ఇస్తామన్నది. నెలకు ఒక్కొక్క సభ్యుడికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏడు స్మార్ట్ స్కూల్స్, సిఎస్ఆర్ స్కీమ్‌లో ఉన్న నిధిలతో వాటిని అభివృద్ధిచేస్తామన్నారు. నవంబర్ 18 లోగా ఖర్చుచేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. గవర్నర్ ఏకపక్ష నిర్ణయాలవలన జరుగుతున్న నష్టాన్ని కేంద్ర హెూంమంత్రికి సిఎం, రెవెన్యూ మంత్రి ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు.

# శెట్టి బలిజ ఐక్యతను చాటుదాం కదలిరండి

కొత్తపల్లి : నవంబర్ 11 ఆదివారం రోజున అమలాపురంలో జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ నందు భారీ బహిరంగ సభకు శెట్టి బలిజ సోదరీ సోదరీమణులు అందరూ కదిలి రావాలని కొత్తపల్లి మండలంలో గుబ్బల తులసీరాం బుధవారం గ్రామ గ్రామానికి పర్యటించి శెట్టిబలిజలు ఐక్యతకు అందరూ కదిలి రావాలని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యువత విద్య ఉద్యోగాల కోసం రెండు వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 10 లక్షల వరకు విద్యా రుణం, మరో 10 లక్షలతో వ్యాపార వృద్ధికి కేటాయించాలని, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఇరువురు చంద్రులను కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బలిజ కులస్తులను తిరిగి బీసీ కుల సర్టిఫికెట్‌లు జీవో అమలు చేయాలని, ఉద్యమ ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. ఉభయగోదావరి జిల్లాలు, విశాఖ జిల్లాతో పాటు 10 అసెంబ్లీ స్థానాలు, 2 పార్లమెంటు స్థానాలు సీట్లు ఇవ్వాలని పేర్కొన్నారు. బలిజలకు నాణ్యతతో కూడిన విద్యను ఎల్ కే జీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, వందెకరాల స్థల సముదాయంలో ఏసి హాస్టల్ నిర్మించాలని, మహిళలకు అసెంబ్లీలో రెండు సీట్లు ఇవ్వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు వెంగళి సుబ్బారావు మాజీ సర్పంచ్ పెంకె సూర్యనారాయణ కర్రి చిన్నారావు కర్రీ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# దయనీయ స్థితిలో ఉన్న బాలికలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: తల్లిమరణంతో దయనీయ స్థితిలోఉన్న ముగ్గరు బాలికలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అండగా నిలిచారు. తక్షణ సాయంగా తన సొంత నిధులు రూ. 5 వేలు అందించారు. 28వ వార్డు అల్లిపురం యాతపేటకు చెందిన ఇనునాం చిన్నారికి ముగ్గరు అడపిల్లలు స్వీపర్‌గా పనిచేస్తూ పిల్లలను పోషించుకుంటుంది. శుక్రవారం చిన్నారి అనుమానస్పదంగా మృతి చెందింది. పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తీసుకు వచ్చారు.

కెజిహెచ్ మార్చురీ వద్ద బోరున విలపిస్తున్న బాలికలను చూపి వెమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తీవ్రంగా చలించిపోయారు. భయం వద్దని అండగా ఉండి అందుకుంటామని భరోసా ఇచ్చారు. చిన్నారి మృతి వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో గ్రామీణ వైద్యులు



కరెళ్ళ.గణపతిరావు వి.బి.టి.రాజు
కొమ్మా.శ్రీనివాసరావు మహమ్మద్.రఫీ చప్పిడి.వెంకటేశ్వరరావు

అమరావతి: 2019వ సంవత్సరం లో జరిగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీకి సిద్ధమవుతున్న గ్రామీణ వైద్య సంఘ నాయకులు అయినటువంటి వీరికి సంఘ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు, వారి శ్రేయోభిలాషులు కలసి సుమారుగా 40 శాతం ఓట్లు ఉన్నాయి. ప్రధానంగా నాలుగు సంఘాల నాయుకులు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీకి సిద్ధమంటున్న కరెళ్ళ.గణపతిరావు, విబిటి.రాజు, కొమ్మా.శ్రీనివాసరావు, మహమ్మద్.రఫీ, చప్పిడి. వెంకటేశ్వరరావు ముఖ్యంగా వీరిలో కరెళ్ళ గణపతి రావు అనుభవ వైద్య సంఘాల సమాఖ్య సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మరియు బిహెచ్ ఎమ్ పిఏ రాష్ట్ర సంఘ అధ్యక్షులు అయిన వీరు రెడ్ క్రాస్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అనేక సామాజిక సేవలు కార్యక్రమాలు అందించినందుకు గాను రాష్ట్ర గవర్నర్లల చేతుల మీదుగా ఐదు సార్లు అవార్డులు, రివార్డులు స్వీకరించారు.

విబిటి.రాజు రాష్ట్ర పీఎంపీ సంఘం ప్రధాన కార్యదర్శిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజిక వైద్యసంఘాల సమాఖ్య రాష్ట ప్రధాన కార్యదర్శిగా ఉంటూ పేద,మద్య తరగతి కుటుంబ సభ్యులకు అనేక సేవలు అందిస్తున్నారు.

కొమ్మా శ్రీనివాసరావు బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు రాజమండ్రి నగరపాలక సంస్థ కార్పరేటర్ గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

మహమ్మద్ రఫీ కోనసీమ ఆర్ ఎమ్ పి,పీఎంపీల ప్రధాన కార్యదర్శి. అనుభవ వైద్య సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా ఉంటూ అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ అల్ ప్రోగ్రసివ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేస్తూ వీరు కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాలు నుండి సంపూర్ణ మద్దతు ఉన్న వీరు పేద మద్యతరగతి ప్రజలలో మమేకమై ఉంటూ ప్రాధమిక వైద్య సేవలు అందిస్తున్నారు.

చప్పిడి.వెంకటేశ్వరరావు పీఎంపీల సంఘం అధ్యక్షుడు మరియు అనుభవ వైద్య సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అయిన వీరు సామాజిక పేద.మధ్య తరగతి వర్గాల వారిని కలుపుకొంటన్న రాజకీయ చైతన్యం కలిగిన వ్యక్తి. ముఖ్యంగా వీరి అందరికీ 2019లో జరగబోయే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రామీణ వైద్య పట్టభద్రులు అందరి సహకారముతో పాటు వివిధ రంగాలలో ఉన్న పటభధ్రులు అందరి పూర్తి సహ సహకారం ఉంటుందని కొందరు మేధావి వర్గంలలో చర్చలు మొదలైనవి. వీరందరూ సూమారు మూడు, నాలుగు, దశాబ్దాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సామాజిక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# పేదల పక్షపాతి ఇందిరమ్మ



విశాఖపట్నం: పేదల పక్షపాతి ఇందిరమ్మ అని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె గోపాల్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా 31వ వార్డు ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పాలు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చివరి రక్తపుబొట్టు దేశ ప్రజల కోసం దారపోస్తానని అన్నమాటలు మరువలేమని ఆయన చెప్పారు. దేశ ప్రధాన మంత్రిగా గరీబ్ హఠావో నినాదంతో రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ చేసి పేదల పక్షపాతిగా దేశ ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయా రని అన్నారు. స్వతంత్ర పోరాటంలో వానరసేన పేరుతో ఉద్యమం చేశారని స్వతంత్రం అనంతరం దేశ అభివృద్ధికి బాటలు వేశారని, అమె ఎప్పుడూ ఈ దేశ ప్రజల కోసమే తపనపడేవారని అటువంటి మహనీయురాలి వర్ధంతి సందర్భంగా నేడు ఈ సేవా కార్యక్రమం నిర్వహించామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి 39వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా పప్పల సునీత



విశాఖపట్నం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 39వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా పప్పల సునీత నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మౌళి క్యాజిల్స్‌లో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా 39వ వార్డుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంఘాలు అభినందన లు తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్ చంద్రమౌళి అభినందనలు తెలిపారు. అనంతరం పప్పల సునీతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సనపల చంద్రమౌళి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి పప్పల సునీత ఎనలేని కృషి చేసారని అన్నారు. కష్టపడి పనిచేస్తే పార్టీ గుర్తింపు నిస్తుందని అన్నారు. పప్పల సునీత మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఈ పదవిని ఇచ్చిందన్నారు. 39వ వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్షురాలుగా నియమించి నందుకు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, విశాఖ నగర అధ్యక్షులు మళ్ళ విజయ్‌ప్రసాద్, ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె రాజు, రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఉత్తర నియోజకవర్గం యువజన అధ్యక్షులు నంబాళ్ళ ఈశ్వరరావు, ఎస్‌సీసెల్ అధ్యక్షులు తాటిపూడి వెంకట్, బూడుమూరు తిరుమలరావు, బుడూమూరు ధమయంతి, పొన్నాడ అప్పారావు, మైనార్టీ సెల్ అధ్యక్షురాలు చిట్టితల్లి, బూత్ కన్వీనర్ జి శరత్‌బాబు, కె. చిన్నంనాయుడు, టి. రామేశ్వరరావు, యువత కమిటీ అధ్యక్షులు ఎం. శ్రీనువాసరావు, సేవాధళ్ కమిటి పి. నాగార్జున ప్రచార కమిటీ అధ్యక్షులు బొత్స మాధవ్, సనపల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో కొత్తకోట ఉన్నత పాఠశాల విద్యార్థులు



రావికమతం : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా విశాఖపట్నంలోని కొత్తగాజువాకలోని జిల్లా శాఖ గ్రంధాలయం వద్ద నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్స్ క్విజ్ పోటీల్లో 25 టీమ్‌లు పాల్గొనగా కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎలిశెట్టి గణేష్, అమిరెడ్డి అశోక్, కుంచా అనూష, గట్టా రాకేష్, పిసారపు వంశీలు అన్ని సబ్జెక్టులలో ప్రతిభ కనబర్చడం ద్వారా ప్రధమ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన వీరు నవంబర్ మొదటి వారంలో విజయనగరంలో జరగబోయే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మాధవి, ఇతర ఉపాధ్యాయులు, స్థానిక గ్రంధాలయ అధికారి కన్నబాబు అభినందించారు.

# నిరంతర సాధనతో పోలీస్‌శాఖలో ఉన్నతపదవులు

### – శ్యామ్ ఇనిస్టిట్యూట్‌అభ్యర్థులకుఎస్పీ విశాల్ గున్నీ పిలుపు

### – తిత్లీబాధితులకు రూ.1లక్ష60వేలు నిత్యావసరవస్తువులు



కాకినాడ: నిరంతర సాధనతో పోలీస్‌శాఖలో ఉన్నత పదవులు సాధించడానికి అవకాశం ఉంటుందని, క్రమశిక్షణ, అంకితభావంతో విద్యను అభ్యసించడం ద్వారా 2025 నాటికి పోలీస్ శాఖలో ఉన్నతాధికార్లుగా శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులు ఎదుగుతారనే ఆశాభావాన్ని ఎస్పీ విశాల్‌గున్నీ వ్యక్తం జేసారు. స్థానిక విద్యుత్‌నగర్‌లో గలశ్యామ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, శ్యామ్ ఇనిస్టిట్యూట్ యాజమాన్యం కలిసి రూ.1లక్ష 60వేల విలువైన వస్తువులను సేకరించారు. బుధ వారం సాయంత్రం ఈ మొత్తం వస్తువులలో 25 కిలో ల బియ్యంబస్తా,, 2కేజిల కందిపప్పు, దుప్పటి, చలిటోపి, బ్యాటరీ లైట్‌లతో కూడిన కిట్లును ఒక లారీపై నౌపాడు మండలంలోని నౌపాడు పంపారు. దీనిని జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ శ్యామ్ ఇనిస్టిట్యూట్ రాష్ట్రంలోనే అత్యధిక పోలీస్‌శాఖలో ఉద్యోగాలు సాధించేందుకు ఉత్తమ శిక్షణ ఇస్తున్న సంస్థగా పేరు ఉందని, అలాగే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో తమ వద్ద శిక్షణ పొందే అభ్యర్థులు, అధ్యాపకులును భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. శిక్షణ పొందే విద్యార్థులు పట్టుదలతో, క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయ డం ద్వారా నూరుశాతం ఫలితాలు సాధించాలనే ఆకాంక్షను ఆయన వ్యక్తంజేసారు. భగవంతుడు మన కిచ్చిన ఆరోగ్యం, ఆయుస్సును కూడా సమాజసేవకు అంకితమై పనిచేసే విదంగా అలవాటు చేసు కోవడం ద్వారా మంచిఫలితాలను సాధించగలమని ఆయన తెలియ జేసారు. ఈ 6నెలల శిక్షణ ద్వారా జీవితంలో విజయాలను సాధించా లని కోరారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న మనం సమాజానికి ఏంచేసామనేది అర్ధం చేసుకుని, ఏదో ఒకటి చేయాలనే తలంపుతో తమ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందే విద్యార్థులతోపాటు అధ్యాపకులను భాగస్వా ములను చేసి ఈ విరాళాన్ని సేకరించి సర్వస్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని తెలియజేసారు. శ్యామ్ ఇనిస్టి ట్యూట్ వ్యవస్థాపకులు, శ్యామ్‌తో పాటు సుబ్రహ్మ ణ్యం, కాకినాడ రూరల్ సి.ఐ చైతన్య కృష్ణ, ఎస్.ఐ ఆలీఖాన్, ఆర్.ఐలు ప్రసాద్, రవికిరణ్‌లు శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ మంజూరు



రావికమతం : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రక్షిత మంచినీటి అందించుట కొరకై సర్వశిక్షా అభియాన్ విశాఖపట్నంవారు స్థానిక పిఎస్ఆర్‌ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.2.5లక్షలు విలువ చేసే ఆర్ఓ ప్లాంట్‌ను మంజూరు చేయగా దీనిని ఎంపిపి దంగేటి రామకృష్ణ, పాఠశాల కమిటీ చైర్మన్ విసారపు రాజుబాబు, సీనియర్ మండల టీడీపీ నాయకులు కోట గోవింద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి.మాధవి, ఇతర ఉపాధ్యాయలు పాల్గొన్నారు. ప్లాంట్‌ను ప్రారంభించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## దూరదర్సన్ కెమెరామెన్ మృతిపై విశాఖలో జర్నలిస్టుల ఘన నివాళి



విశాఖపట్నం: విధి నిర్వహణలో అమరుడైన దూర దర్సన్ కెమెరామెన్ అచ్యుతానంద్ సాహూకు విశాఖలో జర్నలిస్టులు నివాళి అర్పిం చారు. ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స యూనియన్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ జంక్షన్ లో మీడియా ప్రతినిధులు బుధవారం రాత్రి కొవ్వొత్తులు వెలిగించి అచ్యుతనంద్‌కు నివాళు లర్పించారు.

మావోయిస్టులు పోలీస్‌ల ఎదురు కాల్పులు ఘటన న్యూస్ కవరేజ్ చేసే క్రమంలో అచ్యుతానంద్ తూటాలకు బలయ్యాడు. ఆయన త్యాగం ఈ జాతి మరువదని జర్నలిస్టు సంఘ నేతలు అభిప్రాయ పడ్డారు. సమాజం జర్నలిస్టు సేవానిరతిని గుర్తించాలని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే నగర అధ్యక్షులు రావులవలస రాంచంద్రరావు, ప్రధాన కార్య దర్శి కె.చంద్ర మోహన్, ఇండియన్ జర్న లిస్ట్ యూనియన్ సభ్యులు కొటేశ్వర రావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కర్రి ప్రసాద్, కమలుద్దీన్ మౌలానా, ప్రసాద్, రవి, ఆనంద్, శేఖర్, శేషు, రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

### ఇళ్ల నుండి తడి పొడి చెత్త సేకరణ పనులు ప్రారంభించాలి

### ఇంకుడు గుంతల నిర్మాణ పనులను జనవరి 15 కల్లా పూర్తి చేయాలి

### పెరిగిన లేబర్ బడ్జెట్ కు అనుగుణంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి



విశాఖపట్నం : గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మెరుగు పర్చేందుకు నిర్వహిస్తున్న పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి

చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనకాపల్లిలోని శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సమావేశ మందిరంలో

అనకాపల్లి డివిజన్లోని ఎంపీడీవోలు, తాసిల్దార్ లు, ఈ ఓ పి ఆర్ డి లు, ఏ పీ ఓ ల తో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పనులలో విశాఖ జిల్లా రాష్ట్రంలో తుది స్థానంలో ఉందన్నారు. ఇందుకు పనుల్లో జాప్యం ఒక కారణం అయితే, పూర్తి చేసిన పనుల వివరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయకపోవడం మరో కారణం అన్నారు. ఈ సమస్యలన్నింటినీ అధిగమించి విశాఖ జిల్లా అను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ పంచాయతీల వారీగా ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్ల నిర్మాణాన్ని కలెక్టర్ సమీక్షిస్తూ ఇప్పటికే ప్రారంభించిన షెడ్లు నిర్మాణ పనులను వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలన్నారు. చాలా గ్రామ పంచాయతీల లో భూ సమస్య వల్ల షెడ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయని, ఆయా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించి, షెడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. షెడ్ చుట్టూ ప్రహరీగోడను నిర్మించి పోవడమే కాకుండా వాచ్ మెన్ ను కూడా నియమించాలన్నారు. ఇళ్ల నుండి తడి పొడి చెత్త సేకరణ అవసరమైన డస్ట్ బిన్లు, ట్రై సైకిళ్లు, పవర్ ఆటోలు తదితర సామాగ్రిని సమకూర్చు కోవాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ఎంగేజ్ చేసుకొని ఇళ్లనుండి తడి పొడి చెత్త సేకరణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులను సమీక్షిస్తూ, రెండువేలలోపు జనాభా గల ప్రతి గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులు తరహాలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి 15 కల్లా ఈ ఇంకుడు గుంతల నిర్మాణం పనులను పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇళ్ల నుండి వచ్చే వ్యర్థ జలాలు ఈ ఇంకుడు గుంత లలోకి వెళ్లేలా చూడాలన్నారు. తద్వారా మురుగునీరు రోడ్లపైకి రాకుండా ఉండటమే కాకుండా దోమల బ్రీడింగ్ కూడా నియంత్రించవచ్చు అన్నారు. అదేవిధంగా రెండు వేల పైబడి జనాభా ఉన్న గ్రామాల్లో చేపట్టిన భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున నిర్వహించడం వల్ల గత ఏడాది కంటే ఈ ఏడాది 46 శాతం లేబర్ బడ్జెట్ను కేంద్రం రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పెరిగిన లేబర్ బడ్జెట్కు అనుగుణంగా జిల్లాలో ఉపాధి హామీ పనులను చేపట్టి ఉపాధి కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి పండ్లను కల్పించి వేతనాలను సకాలంలో చెల్లించాలని అధికారులకు ఆయన సూచించారు. 2014 -15 నుండి ఇప్పటి వరకు చేపట్టిన పలు ఉపాధి హామీ పనులు పూర్తి చేసి, పూర్తయినట్లుగా వాటి వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయకపోవడం వల్ల జిల్లాకు రావాల్సిన ఉపాధి హామీ నిధులు సకాలంలో అందటం లేదని కలెక్టర్ తెలిపారు. ఆయా పనుల వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్డేట్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ కన్వర్జెన్స్ పనుల్లో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో నిర్వహిస్తున్నాను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. పంట కుంటలు, వర్మి కంపోస్ట్ యార్డ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే ఈ పనుల నిర్వహణ బాధ్యతను ఆయా గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు చేపట్టాలని, అన్ని శాఖల అధికారుల సమన్వయ తో ఆయా పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు, తాసిల్దార్ లు, ఈ ఓ పి ఆర్ డి లు, ఏ పీ ఓ లు తదితర అధికారులు ఒక టీమ్గా ఈ పనులు నిర్వహిస్తే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు. ట్రైనీ కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ డి వి రమణ మూర్తి, గృహ నిర్మాణ సంస్థ పిడి ప్రసాద్, dwma ఏపిడి తదితరులతోపాటు అనకాపల్లి డివిజన్లోని అన్ని మండలాల ఎంపీడీవోలు, తాసిల్దార్ లు, ఈ ఓ పి ఆర్ డి లు, ఏ పీ ఓ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## జిల్లాలోని రోడ్లన్నీ భద్రతా రహదారులుగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: జిల్లాలోని రోడ్లన్నీ భద్రతా రహదారులుగా తీర్చిదిద్దాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. రోడ్లను అన్నింటినీ పరిశీలించి ఎక్కడ ప్రొటెక్షన్ వాల్స్, రైలింగ్, రేడియం స్టికర్లు, సైనేజస్ ఎక్కడ అవసరమవుతాయో గుర్తించి వెంటనే అక్కడ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పాడేరులో జరిగిన ఆటో యాక్సిడెంట్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా లోని ఘాట్ రోడ్లు అన్నింటినీ భద్రతా రహదారులుగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైవింగ్ నిర్లక్ష్యంతో చేసే ఆర్‌టిసి బస్సు డ్రైవర్లను గుర్తించి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అవసరమైతే వెంటనే విధుల్లోంచి తొలగించాలని ఆర్‌టిసి ఆర్‌ఎంను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే డ్రైవర్లకు డ్రైవింగ్, రోడ్ సిగ్నల్స్‌పై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రోడ్లుపై గుంతలు ఉండటమే ప్రమాదాలను ప్రధాన కారణమని పోలీస్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రోడ్డు ప్యాచ్ వర్కులు వెంటనే నిర్వహించాలని, ఆరు లైన్ల రహదారి విస్తరణ పనులను వేగవంతంచేయాలని ఆర్ అండ్ బి మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎడిసిపి (ట్రాఫిక్) రమేష్ కుమార్, ఎసిపి (ట్రాఫిక్) కె. ప్రభాకర్, ఆర్‌టిసి ఆర్‌ఎం సుదేష్ కుమార్ తదితరులతో పాటు రవాణా, ఎక్సైజ్ రోడ్లు, భవనాలు, పంచాయితీరాజ్, జివిఎంసి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సీనియర్ నేషనల్ జూడో ఛాంపియన్‌షిప్ బ్రోచర్ విడుదల

విశాఖపట్నం: జనవరి 3 నుండి 7వ తేదీ వరకు సీనియర్ నేషనల్ జూడో ఛాంపియన్‌షిప్ పురుషుల, మహిళల పోటీలు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకట్ నమిసెట్టి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జూడో ఛాంపియన్‌షిప్ బ్రోచర్‌ను కలెక్టర్ విడుదలచేశారు. డిఎస్ డిఒ జూన్ గెలియెట్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# అమరావతి హ్యాపీ నెస్ట్‌పై సీఎం సమీక్ష



అమరావతి: రాజధానిలో ప్రజా గృహ నిర్మాణ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. రాజధానిలో చేపడుతున్న ఈ మొట్ట మొదటి ప్రాజెక్టును అత్యుత్తమ ప్రాజెక్టుగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టంచేశారు. సీఆర్‌డీఏ పనుల పురోగతిపై సీఎం ఈరోజు సమీక్ష నిర్వహించారు. ప్రజల కోసం చేపడుతున్న గృహ నిర్మాణ ప్రాజెక్టుపై సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ ప్రజంటేషన్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ పేరుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుపై ప్రజలలో ఇప్పటికే ఆసక్తి పెరిగిందని సీఎం అన్నారు. ప్రజల అంచనాలకు ఏమాత్రం తీసిపోని విధంగా హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును పూర్తిచేయాలని సీఎం సూచించారు. సొంత గృహాలు కొనుగోలు చేయాలనుకునే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల కోసం హ్యాపినెస్ట్ తరహాలో ఈ గృహ నిర్మాణ ప్రాజెక్టు ఉంటుందన్నారు. నేలపాడు సమీపంలో 14.46 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించనున్నారు. మొత్తం 12 టవర్లలో 1200 ఫ్లాట్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో ఆరు టవర్లలో 600 ఫ్లాట్లను జీ+18 విధానంలో నిర్మించనున్నారు. చ.అడుగు ధర సుమారు 3,500 రూపాయలుగా ఆరు కేటగిరీల్లో ఫ్లాట్ల పరిమాణాలు ఉండనున్నాయి. వెబ్‌పోర్టల్‌లో ఒక్కో ఫ్లాట్‌ను నిశితంగా పరిశీలించుకునేందుకు వీలుగా త్రీడీ గ్రాఫిక్స్‌ను సిద్ధం చేస్తున్నారు. దీనికోసం నవంబర్ 9 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను అందుబాటులో ఉంచనున్నారు. మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యం విధానంలో దరఖాస్తులను స్వీకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టును పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజధానిలో చేపట్టే ప్రతి ప్రాజెక్టు నిర్మాణంపై కచ్చితమైన కార్య ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

## జగన్‌పై దాడి కేసు నిందితుడికి రక్షణకల్పిస్తాం

### హోంమంత్రి చినరాజప్ప



అమరావతి: ప్రతిపక్ష నేత జగన్‌పై విశాఖ విమానాశ్రయం లో జరిగిన దాడి కేసులో నిందితుడికి భద్రత కల్పిస్తామని ఏపీ హోంశాఖ మంత్రి చినరాజప్ప భరోసా ఇచ్చారు. ఈ కేసు విచారణలో ఎలాంటి అనుమానాలకు తావులే దన్నారు. ఈ ఘటనపై కొందరు నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, విచారణలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని హోంమంత్రి స్పష్టంచేశారు. జగన్ అంటే అంటే తనకు అభిమానమని, తనంతట తానే ఆయనపై దాడి చేశానంటూ నిందితుడు శ్రీనివాసరావు నిన్న చెప్పాడు. జగన్‌పై దాడి రాజకీయంగా మారిపోయిందని, తన ప్రాణాలకు హాని ఉందని, తనకు రక్షణ కల్పించాలంటూ వేడుకున్నాడు. తనను చంపి రాజకీయం చేయాలనుకుంటు న్నారంటూ వాపోయాడు. ఒకవేళ తాను చనిపోతే తన అవయవాలు దానం చేయండంటూ శ్రీనివాసరావు నిన్న విశాఖ పోలీసులు కేజీహెచ్‌కు తరలిస్తున్న సమయంలో మీడియాకు చెప్పిన విషయం తెలిసిందే.

## సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు జిల్లా పర్యటన



విశాఖపట్నం : రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు నంబర్ 1 గురువారం రాత్రి 9:15 గంట లకు విశాఖపట్నం విమాం ాశ్రయానికి చేరుకొని విశాఖలో రాత్రి బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 9 గంటలకు అనకాపల్లి మండలం మారేడు పూడి గ్రామానికి బయలుదేరి వెళ్తారు. ఉదయం 10 గంటలకు మారేడు పూడి లోని పూసల కాలనీ మరియు తాళ్లపాలెం లో నిర్మించిన హుదూద్ హౌసింగ్ కాలనీలను మంత్రి ప్రారంభిస్తారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.00 గంటలకు అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామానికి మంత్రి బయలుదేరి వెళ్తారు. పూడిమడక -2 మరియు పూడిమడక -3 లో నిర్మించిన హుదూద్ హౌసింగ్ కాలనీ లను మంత్రి ప్రారంభిస్తారు. ఈ ప్రారంభోత్సవ అనంతరం సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు.

### నేటి నుంచి దక్షిణంలో రెండో విడత

# రావాలి జగన్.. కావాలి జగన్..

- నియోజకవర్గ సమస్యలను తెలుసుకునేందుకే పాదయాత్రలు
- రాజన్న రాజ్య స్థాపనకోసమే ప్రజలు ఎదురుచూపు
- దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డా. పైడి వెంకట రమణమూర్తి



విశాఖ సిటీ : విశాఖ దక్షిణ నియోజకవర్గంలో రెండో విడత పాదయాత్రలో భాగంగా నేటి నుంచి జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని పార్టీ ఆదేశాను సారం చేపడుతున్నా మని విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ఒక ప్రకటన లో తెలియజేశారు. నియోజక వర్గంలోని గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలుపై అవగాహన కల్పిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఉన్న (15, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 44) 14 వార్డులను కలుపుకుని ఆయా వార్డు అధ్యక్షుల ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో ఈ పాదయాత్ర కార్యక్ర మాన్ని చేపడుతున్నామని తెలియజేశారు. ఇందుకు పార్టీ పెద్దల సహాయ సహకారాలు, నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలను, ప్రజలను సమ న్వయం చేసుకుని ప్రజల వద్దకు వెళుతున్నామని డాక్టర్ పీవీఆర్ తెలియజేశారు. కొద్ది రోజుల క్రితం నియోజకవర్గంలో మొదటి విడతగా చేసిన పాదయాత్రల్లో ప్రజల వద్ద నుండి అనూహ్యమైన స్పందన లభించిందని, ప్రజలు స్వచ్ఛందంగానే మా శ్రేణులకు స్వాగతాలు పలుకుతున్నారని, ముఖ్యంగా మహిళలు హారతులు పడుతూ తమను ఆశీర్వదిస్తున్నారని తెలియజేశారు.

ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాజన్న రాజ్య స్థాపన కోసం జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలపై ప్రజలు తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, పాలకులు తమ అధికారాన్ని స్వలాభం కోసమే వినియోగిస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆయన ఎద్దేవా చేశారు.

వీటన్నిటినీ గమనిస్తున్న ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాజన్న బిడ్డ జగనన్నకు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# ఐక్యతకు మారు పేరు సర్ధార్ వల్లభాయ్ పటేల్

### సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఐక్యత ర్యాలీ



విశాఖపట్నం : బారత దేశ ఐక్యతకు ఎంతగానో కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ట్రాఫిక్ ఎ.సి.పి కింజరపు ప్రబాకర్ పెర్కొన్నారు. ఈమేరకు జాతీయ ఐక్యత దినోత్సవం, సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆర్.అండ్.బి కూడలి నుండి ఆర్.కే.బీచ్ వరకు బుదవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ పొలీస్ ప్రత్యేక రక్షణ దళం చే సైకిల్ ర్యాలీ నిర్వహించారు. 60 మంది తో 50 కిలో మిటర్ల వరకు ర్యాలీ నిర్వహించమన్నారు. అదేవిదంగా పర్యావరణ నిర్మిచుకోవడం ద్వార శారీరిక దృఢత్వం పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పొలీస్ ప్రత్యేక రక్షణ దళం సి.ఐ దానయ్య, ట్రాఫిక్ సి.ఐ జి.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్ .ఐ శంకర్ నారాయణ, ప్రత్యేక రక్షణ దళం ఎస్.ఐ లు బి.రమేష్, శ్రీధర్ పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గు న్నారు.

## విశాఖనగర పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### స్వచ్ఛ అంబాసిడర్, సి.యం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ




విశాఖపట్నం : విశాఖ నగర పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని స్వచ్ఛ భారత్ అంబాసిడర్, సి.యం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ పేర్కొన్నారు. సి.యం. ఆర్ సెంట్రల్ లో బుధవారం ఆయన ప్రజలను చైతన్యవంతం చేయడానికి సంతకాల సేకరణ (సిగ్నచర్ క్యాంపయిన్) ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తడి-పొడి చెత్తను విభజించి పారిశుధ్య కార్మికు లకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కంపోస్ట్ తయారీకి ముందుకు రావాలని కోరారు.

నగరంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్రత్యామ్నాయంగా కాగితం, గుడ్డ సంచులను వినియోగించాలని ప్లాస్టిక్ రహిత నగరంగా రూపొందించాలని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీగా, స్వచ్ఛ నగరంగా విశాఖ రూపొందు తున్నందున అందుకు ప్రతి పౌరుడు దోహదపడాలని కోరారు.

కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి అధ్యక్షతవహిస్తూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2019 నిబంధనలు అనుసరిం చడం ద్వారా ఉత్తమ ర్యాంకు సాధనకు దోహదపడాలని కోరారు. కార్యక్రమం లో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ తదితరు లు పాల్గొన్నారు. అనంతరం ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సపోర్ట్‌గా సంతకాలు చేశారు.

### సమగ్రత.. సమైక్యతా నినాదం... సర్ధార్ ఆశయం:

విజయనగరం : జాతీయ సమాఖ్యత, సమగ్రతలకు మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు అంకితం కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎం. హరి జవహర్‌లాల్ ఉద్భోదించారు. స్వర్గీయ సర్ధార్ వల్లభాయి పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యోదయంలో, అనంతరం జాతీయ సమాఖ్యతకు సర్ధార్ చేసిన కృషి, త్యాగ నిరతి ఆదర్శప్రాయమన్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com